https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 290 | కర్నూలు | శనివారం, 02 మార్చి 2024 | పేజీలు 8 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



# మారీచులతో యుద్ధం చేస్తున్నా






- పేదలకు అంతర్జాతీయస్థాయి విద్యకోసం తపన
- ఇంగ్లీష్ మీడియంతో పెద్ద చదువులు చదవాలని కోరిక
- జగన్ ఒక్కడు లేకుంటే పేదల చదువులే ఆగిపోతాయి
- కృష్ణాజిల్లా పామర్రులో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన
- జగనన్న విద్యా దీవెన నిధుల విడుదల

ఏపీ అభివృద్ధి కోసం పనిచేస్తుంటే కొందరు వెనక్కి లాగాలని చూస్తున్నారని సీఎం జగన్ ఆరోపించారు. అలాంటి మారీచులతో తానూ యుద్ధం చేస్తున్నానని తెలిపారు. జగన్ అనే వ్యక్తి ఒక్కడు తప్పుకుంటే.. పేదలకు ఇచ్చే పథకాలన్నీ నిరుగారిపోతాయని హెచ్చరించారు. చంద్రబాబు, పవన్ చెప్పే అబద్దాలను ప్రజలు నమ్మవద్దన్నారు. ప్రతి ఇంటికి కేజీ బంగారం, బెంజి కార్లు ఇస్తామని కూడా ప్రచారం చేస్తారన్నారు. ఇలాంటి కల్లబొల్లి మాటలు నమ్మవద్దని, పేదలకోసం పనిచేసిన తనను గుర్తుపెట్టు కోవాలని సీఎం జగన్ కోరారు. జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం కృష్ణా జిల్లా పామర్రులో పర్యటించారు. జగనన్న విద్యా దీవెన కార్యక్రమంలో సీఎం పాల్గొని నిధులు విడుదలచేశారు. రాష్ట్రంలో ఉన్నత విద్య అభ్యసిస్తున్న 9.44 లక్షల మంది విద్యార్థులకు సంబంధించి జగనన్న విద్యా దీవెన కింద 708.68 కోట్ల రూపాయల నిధులను జగన్ విడుదల చేశారు. సీఎం జగన్ పామర్రులో బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ అకౌంట్ లో పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్ జమ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీఎం జగన్ మాట్లాడారు. - విజయవాడ, శ్రీచక్ర :

7

# వైసీపీ కార్యకర్తల అధికార మదం

- గిరిజన మహిళను ట్రాక్టర్‌తో గుద్ది చంపటం దుర్మార్గం
- టీడీపీ ఏపీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి,మార్చి1(శ్రీచక్ర):


ఆఖరి రోజుల్లోనూ వైసీపీ కార్యకర్తల అధికార మదం తగ్గడం లేదని టీడీపీ ఏపీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం నాడు టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... పల్నాడు జిల్లా రెంటచింతల మండలం మల్లవరంలో బాణావత్ సామిని అనే గిరిజన మహిళను ట్రాక్టర్‌తో గుద్ది చంపటం దుర్మార్గమని చెప్పారు. తాగడానికి గుక్కెడు నీళ్లు అడిగితే ప్రాణాలు తీశారంటే జగన్ పాలన రాతియుగం కాక మరేంటి? అని ప్రశ్నించారు. తాగే నీళ్ల దగ్గర కూడా పార్టీల పేరుతో పక్షపాతం చూపించటం దౌర్భాగ్యమన్నారు. పార్టీలు చూడం, కులం చూడం అంటూ డబ్బాలు కొట్టిన జగన్ రెడ్డి దీనికి ఏం సమాధానం చెబుతారు? అని నిలదీశారు. నా ఎస్సీ, ఎస్టీ అంటున్న జగన్ రెడ్డికి వారిపై జరుగుతున్న మారణకాండ కనిపించటం లేదా? అని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రోద్బలంతోనే పల్నాడులో వైసీపీ కార్యకర్తలు కిరాతకంగా ప్రవర్తిస్తున్నారని విరుచుకుపడ్డారు. సామిని బాయిని చంపిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరో 50 రోజుల్లో టీడీపీ -జనసేన కూటమి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పుడు అధికారమదంతో అరాచకం చేస్తున్న వారందరకి రాబోయే ఎన్నికల్లో బడితే పూజ ఖాయమని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# జగన్ విద్వేషానికి ఎంతమంది బలికావాలి

- అక్రమ కేసులతో నా కుమారుడని వేధించారు: ప్రత్తిపాటి

అమరావతి,మార్చి1(శ్రీచక్ర) :


గద్దె దిగే సమయంలో కూడా జగన్ తన విధ్వంసం విద్వేషాన్ని కొనసాగిస్తున్నారని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. 'నిన్న.. నా కుమారుడు శరత్ ను 16 గంటల పాటు గుర్తు తెలియని ప్రాంతాల్లో తిప్పారు. రాజకీయంగా ప్రజాక్షేత్రంలో నన్ను ఎదుర్కోలేక.. అక్రమ కేసులు పెట్టి నా కుమారుడిని అరెస్టు చేసి నన్ను నైతికంగా ఇబ్బంది పెట్టాలని ప్రయత్నిస్తున్నారు. బెదిరింపులకు భయపడేది లేదు. నేను న్యాయాన్ని, ధర్మాన్ని నమ్ముకున్నా. అరాచకం అకృత్యాలు నమ్ముకున్న జగన్‌ను అవే తొక్కిపెట్టడతాయి. ఏపీ స్టేట్ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ ఎవరి ఆదీనంలో ఉంది? ప్రతిపక్షాలపై కక్ష సాధింపు కోసమేనా ప్రభుత్వానికి సంబంధం లేకుండా రెవెన్యూ ఇంటెలిజెన్స్ సృష్టించింది? డీఆర్ఐ ఇప్పటివరకు పెట్టిన కేసులన్నీ తెలుగుదేశం నేతలపైనే. తెలుగుదేశం జనసేన సభలు విజయవంతం అవుతుండటంతో వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు డీఆర్ఐ అక్రమ కేసుల్ని తెరపైకి తెస్తోంది. చెల్లికే అన్నపై నమ్మకం లేకుంటే, ఇక మాలాంటి వాళ్ల పరిస్థితి ఏంటి? ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదానికి.. నా కుమారుడిపై పెట్టిన కేసే నిదర్శనం. వ్యవస్థల్ని విచ్ఛిన్నం చేసి.. తన వికృత చేష్టలకు ప్రభుత్వ యంత్రాంగాన్ని వాడుకుంటున్నారు. జగన్ రెడ్డి చేస్తున్న కుట్రలు, కుతంత్రాలు తెలుగుదేశం పార్టీ, నా ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేవు' అని ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు.



# టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు

- అణచివేతే లక్ష్యంగా వేధింపులు
- గవర్నర్‌కు చంద్రబాబు లేఖ

అమరావతి,మార్చి1(శ్రీచక్ర) :



టీడీపీ నేతలు, కార్యకర్తల అణచివేతే లక్ష్యంగా అధికార పార్టీ వైసీపీ.. అక్రమ కేసులు పెట్టి వేధిస్తోందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. వైసిపి అధికార దుర్వినియోగంపై లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను రాజకీయ కక్షల కోసం వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి పుల్లారావు కుమారుడు అక్రమ అరెస్టును ప్రస్తావిస్తూ ఏపీఎస్ఆర్డీఆర్ఐ దుర్వినియోగాన్ని లేఖలో తెలిపారు. ప్రభుత్వ విభాగాల ద్వారా టీడీపీ నేతలు, కార్యకర్తలపై జగన్ అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఏపీఎస్ఆర్డీఆర్ఐను ప్రతిపక్షాలను వేధించేందుకు ఆయుధంగా ప్రభుత్వం వాడుకుంటోందని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అధికార పార్టీకి విధేయుడైన చిలకల రాజేశ్వరరెడ్డిని ఆ సంస్థకు ప్రత్యేక కమిషనర్‌గా నియమించుకుని టీడీపీ నేతలను టా÷-గ్గ÷ట్ చేస్తున్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును ఈ విభాగం ద్వారా కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారు. మళ్లీ ఇప్పుడు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ ను కేసులో ఇరికించి అరెస్టు చేశారు. శరత్ పనిచేసిన సంస్థలో కేవలం 68 రోజులు మాత్రమే అడిషనల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించారు. అయినా ఏపీఎస్ఆర్డీఆర్ఐ డిప్యూటీ డైరెక్టర్ సీతారామ్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో జరిమానా విధించి విచారణ జరుపుతోంది. కేవలం టీడీపీ నేతలను వేధించడమే ఏపీఎస్ఆర్డీఆర్ఐ పనా?.. ఏపీఎస్ఆర్డీఆర్ఐ ఏర్పడ్డాక రాష్ట్రంలో ఎన్ని కేసులు నమోదు చేసిందని చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు.ప్రభుత్వం సీఐడీని జేబు సంస్థగా మార్చుకుని ఇప్పటికే ప్రత్యర్థి పార్టీ నేతలపై కేసులు పెట్టి వేధిస్తోంది. ఇప్పుడు మళ్లీ కొత్తగా ఏపీఎస్డీఆర్ఐ ద్వారా ప్రత్యర్థులను ఆర్థికంగా, రాజకీయంగా బలహీనపరిచే కుట్ర చేస్తోంది. వారి వేధింపులు భరించలేక పలువురు వ్యాపారవేత్తలు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతుందనే భయంతో టీడీపీ నేతలను టా÷-గ్గ÷ట్ చేసి వేధిస్తున్నారు. ఇలాంటి చట్టవ్యతిరేక పనులు ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. అధికారం దుర్వినియోగం చేసే ప్రభుత్వ చర్యను నిలువరించాలని కోరుతున్నాని గవర్నర్‌కు రాసిన లేఖలో కోరారు.

## ఇంటింటికీ బీఎస్పీ కార్యక్రమం



ఇంటింటికి బిఎస్పి కార్యక్రమం 24వ రోజు ధర్మపేట, నెహ్రూ నగర్ పరిసరాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కర్నూలు నగర అధ్యక్షులు సాదిక్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా కర్నూలు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి గాడి అరుణ్ కుమార్ పాల్గొన్నారు ధర్మపేట, నెహ్రూ నగర్ పరిసరాలలో ప్రజల వద్దకు వెళ్లి ఇంటింటిని దర్శించి ప్రజలతో వారి కష్టసుఖాలు తెలుసుకోవడం జరిగింది. ప్రజలు ఇప్పుడున్న అధికార ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారు. ప్రజలకు బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్క పేద వాళ్లకి ఇల్లు నిర్మిస్తామని హామీలు ఇవ్వడం జరిగింది. బిఎస్పీ కరపత్రాలను పంచుతూ ఏనుగు గుర్తుపై ఓటు వేయండి అని బీఎస్పీ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ గాడి అరుణ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు మధుకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవికాంత్, ట్రెజరర్ సాల్మన్, రామ్ బాబు, నాయక్, సీనియర్ నాయకులు చంద్రమౌళి, తిక్కన్న, కేశాన్న, డేవిడ్, స్థానిక మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తప్పుచేసిన వారే అరచిగీపెడతారు !

నోరున్నోడిదే ఊరు..బడితె ఉన్నోడిదే బర్రె..ఈ సామెత బిఆర్ఎస్‌కు బాగా సరిపోతుంది. నోరు పెద్దది చేయడం ద్వారా పదేళ్ల పాపాలను కప్పిపుచ్చుకోవాలని చూస్తోంది. తప్పుచేసిన వాళ్లే గాయ్ గాయ్ చేస్తారు. అరిచి గీపెడతారు. పెడబొబ్బలు పెడతారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు అదే చేస్తున్నారు. ఇంతకాలం తమదే అధికారం అనుకున్నారు. జీవితాంతం తామే అధికారంలో ఉంటామని అనుకున్నారు. తండ్రి తరవాత తనయుడే సిఎం అవుతాడని భావించారు. గడీల రాజ్యం నెలకొల్పి దానిని కొనసాగిద్దా మనుకున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల దెబ్బతో ..ఓటమిని తట్టుకోలేక పోతున్నారు. అందుకే ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. తెలంగాణను అప్పులకుప్ప చేసి, దోపిడీకి తెరలేపి, సర్వనాశనం చేసిన వారే ఇవాళ..నోరు పెద్దది చేస్తున్నారు. అప్పులపై ప్రశ్నలకు సమాధానం లేదు. కాళేశ్వరం అవినీతిపైనా సమాధానం లేదు. ధరణి అక్రమాలపై నోరు మెదపరు. ప్రభుత్వ భూముల మాయంపైనా జవాబు చెప్పరు. నాటి ఎమ్మెల్యేలు, మంత్రుల భూ దందాలపైనా నోరువిప్పరు. ఇదంతా ఎందుకంటే ఎక్కడ తమ పునాదులు కదులుతాయోనన్న భయం వారిని వెన్నాడుతోంది. అందుకే ఎదురుదాడి దిగుతున్నారు. ఈ సమాధానాలు పక్కన పెట్టి జీతాలు ఇవ్వడం లేదంటారు. సకాలంలో నీళ్లు రావడం లేదంటారు. అప్పుడే కరెంట్ పోయిందని అంటారు. ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తారని అంటారు. ఇవన్నీ అడిగితే..వీటిపై ఎదురు తదాడి చేస్తే..కాంగ్రెస్ సమాధానం చెప్పలేదని అనుకుంటున్నారు. అందుకే ఓ క్రమపద్ధతిలో గత మూడు నెలలుగా ఎదురుదాడితో బిఆర్ఎస్ ముఖ్యులు ముందుకు సాగుతున్నారు. లోక్‌సభ ఎన్నికలు ముంచు కొస్తున్న సమయంలో తెలంగాణలో బిఆర్ఎస్ ఉనికి కోల్పోవడం ఖాయమని ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్, బిజెపిలకన్నా ఎక్కువగా ఒత్తిడికి గురవుతోంది. భారత రాష్ట్ర సమితి. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన మూడు నెలల్లో మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు ఎదుర్కోవాల్సి రావడం..అవినీతి, అక్రామల పాపాలు వెన్నాడడంతో పాటు, ప్రజల్లో ప్రాభవం కోల్పోవడంతో తట్టుకోలేక పోతున్నారు. అధికారంలో ఉండగా ప్రజలను ఎందుకు కలవాలన్న వారే ఇప్పుడు నా ప్రజలు అంటూ బయలుదేరారు. ఓ వైపు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి.. మరో వైపు పోటీకి సిద్ధంగా లేని పార్టీ నేతలు, బలమైన అభ్యర్థుల్ని ఎంపిక చేసుకోవ డానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించకపోవడం ..మరితం టెన్షన్‌కు గురి చేస్తున్నాయి. ఈ సమయంలో బలంగా ప్రజల్లోకి వెళ్లడానికి ఓ అజెండా కూడా కరవైంది. దీనికితోడు కాళేశ్వరం పాపాలను నిత్యం ప్రశ్నిస్తున్నారు. మేకపోతు గాంభీర్యం ప్రదర్శించకుంటే బాగుండదని అనుకున్నారో ఏమో...ఇప్పుడు మేడిగడ్డ అంటూ బయలుదేరారు. మొన్నటికి మొన్న మేడిగడ్డకు కాకపోతే బొందలగడ్డకు వెళ్లండని అక్కసు వెళ్లగక్కిన కెసిఆర్ ఇప్పుడు అదే మేడిగడ్డకు తన తనయుడి సారథ్యంలో పటాలాన్ని పంపుతున్నారు. ఇదంతా కూడా ఎదురుదాడి పథకంలో భాగం తప్ప మరోటి కాదు. ఇలాచేస్తే ప్రజల్లో ఇమేజ్ పెంచు కోవచ్చు... కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొట్టవచ్చన్న భావన కావచ్చు. తెలంగాణ ఉద్యమంలో కీలకమైన నీళ్ల అజెండాతోనే మళ్లీ వెళ్లాలని.. కాళేశ్వరం విషయంలో తాము చేసిన కృషిని తక్కువ చేస్తున్న ప్రభుత్వ వైఖరిని తప్పు పడుతూ ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించడం కూడా కావచ్చు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తెలంగాణ ఉద్యమం నాటి నినాదం మరోమారు తెరపైకి వచ్చింది. ఉద్యమ కాలం నాటి నీళ్లు, నిధులు, నియామకాలు నినాదం ఇప్పుడు మార్మోగుతోం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై దశాబ్దం కావొస్తున్నా ఉద్యమ కాలం నాటి నీళ్లు, నిధులు, నియామకాలు సాకారం కాలేదన్నది జగమెరిగిన సత్యం. ఎందుకంటే కెసిఆర్ పాలనలో కాళేశ్వరం కట్టి నీటి సమస్య తీరిందన్నారు. లక్షా నలభైవేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. తెలంగాణ ప్రజలు అంతా ధనవంతులయ్యారని, ఎకరా భూమి ఎక్కడా 30 లక్షలకు తక్కువ లేదని నమ్మ బలికారు. ఇలా ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చామని పదేళ్లుగా ప్రచారంలో ప్రజలను ముంచారు. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై కాంగ్రెస్ బీఆర్ఎస్‌ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేయడంతో పదేళ్ల అధికార మత్తులో ఉన్నవారి కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. దీనిని తప్పించుకునేందుకు నల్లగొండలో ఓ సభ పెట్టి కాంగ్రెస్‌ను విమర్శించే పనిచేపట్టింది. ఇప్పుడు చలో మేడిగడ్డ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. కాళేశ్వరం సమగ్ర స్వరూపాన్ని ప్రజలకు తెలియజెప్పే ప్రయత్నాలు ప్రారంభించింది. పార్లమెంటుకు ఎన్నికలు జరగబోతున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీ కనీసం ఓ రెండు సీట్లయినా గెలవకుంటే ..ఇక ఆ పార్టీ లేచి నిలబడదు. అందుకే ప్రాజెక్టుల సందర్శన పేరిట ప్రజాక్షేత్రంలోకి దిగడంలో రాజకీయం చేస్తోంది. గతంలో అధికారంలో ఉండగా మేడిగడ్డకు ఒక్కరిని కూడా పోకుండా పోలీసులను కాపలా పెట్టింది. బహుశా ఎన్నికలయ్యేంత వరకు ఈ కార్యాచరణ కొనసాగుతుందని అంచనా. కాళేశ్వరంప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ ఎన్నికలకు ముందు కుంగిపోయిన విషయం వెలుగు చూసింది. అప్పటినుంచి రాష్ట్ర రాజకీయాల్లో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... బీఆర్ఎస్ వైఖరిని ఎండగట్టేందుకు అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులపై శ్వేత పత్రం విడుదల చేసింది. 'కాళేశ్వరం ఓ విఫల ప్రాజెక్టుగా ఎత్తిచూపింది. బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని తెలంగాణ ప్రజానీకానికి తెలియచేసింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి.. బ్యారేజీలోని లోపాలను ఎత్తిచూపారు. ఆనాడు రమ్మని బిఆర్ఎస్‌కు ఆహ్వానం పలికినా తిరస్కరించిన వారు ఇప్పుడు అదే మేడిగడ్డకు వెళ్లడం రాజకీయయాత్ర కాక మరోటి కాదు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తే ఉంటారు..లేకుంటా కాలగర్భంలో కలసిపోతారు. రాజకీయ అవినీతికి పాల్పడే పార్టీలను ప్రజలు ఎప్పటికప్పుడు గుర్తించి వాతు పెడితేనే మరోమారు ఇలాంటి అక్రమాలకు తావుండదని గుర్తించాలి.

## టిడిపి పాలనోలనే అభివృద్ధి సాధ్యం

- వైకాపా అరాచకాలను అడ్డుకోవాలి: కాల్వ

**అనంతపురం, మార్చి1(శ్రీచక్ర):**

టీడీపీ పాలనలోనే పట్టణాలు, నగరాల్లో అభివృద్ధి సాధ్యమయ్యిందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కాల్వ శ్రీనివాసులు అన్నారు. టిడిపితోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమయ్యిందన్నారు. కానీ వైకాపా పాలనలో దోపిడీ, అధికార దుర్వినియోగం తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. వైసీపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే తాగునీటి వనరులు అభివృద్ధి చేస్తామన్నారు. చిన్న రుణాలు, ఇంటి పన్నుల బకాయిలు మాఫీ చేస్తామన్నారు. వైసిసి అధికారం÷–లోకి వచ్చాక ఆర్టీసీ చార్జీలు పెంచేశారన్నారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగి సామాన్యుల జీవనం భారమైందన్నారు. ఇసుక సరిగ్గా దొరక్కపోవడం వల్ల భవన నిర్మాణ కార్మికులు పస్తులుండే పరిస్థితులు దాపురించాయన్నారు. వైసీపీ అరాచకాలకు అడ్డుకట్ట వేసేందుకు టీడీపీ పోరాడుతూనే ఉందన్నారు. టీడీపీ పాలనలో ఎస్సీ, బీసీ, మైనారిటీ, బ్రాహ్మణ కార్పొరేషన్లకు సబ్సిడీ రుణాలు అందించామన్నారు. వాటిని వైసీపీ పాలనలో రద్దు చేశారన్నారు. ప్రతిపక్ష నాయకుడికి రాష్ట్రంలో పర్యటించే హక్కు లేకుండా చేశారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకులను స్వేచ్ఛగా ప్రజల వద్దకు వెళ్లే హక్కులేకుండా చేశారని అన్నారు. వేలాది మందితో కుల సంఘాల మీటింగులు, ర్యాలీలు, సభలు, పెట్టుకోడానికి అనుమతి ఇస్తున్న ప్రభుత్వం శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఎన్నికల్లో వైసీపీ మంత్రులు చేసిన అక్రమాలు బట్టబయలు అవుతాయన్న భయంతోనే అనుమతి ఇవ్వటం లేదని విమర్శించారు. ప్రజాక్షేత్రంలోనే తమ వైఫల్యాలు, అవినీతిని, గూండాగిరిని ప్రజలకు వివరిస్తామని...తమ పాలనపై ప్రజలు విసిగెత్తారు కాబట్టే ప్రజల తరపున నిలబడుతున్న నేతలను ఇళ్లలో నిర్భందిస్తున్నారని కాల్వ శ్రీనివాసులు వ్యాఖ్యానించారు.

## వందశాతం ఫలితాల కోసం కృషి

**జనగామ, మార్చి1(శ్రీచక్ర):**

పరీక్షలో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా విద్యశాఖ కృషి చేస్తోందని డీఈవో తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం టాప్10లో ఉండే విధంగా కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షతో భయం తొలిగిపోతుందని అన్నారు. పరీక్షల్లో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు మరింత కష్టపడి చదవాలని సలహాలు, సూచనలు అందజేస్తామన్నారు. 10జీపీఏలో తక్కువ వచ్చిన వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరీక్ష విధానంలో మెళకువలు నేర్పుతారన్నారు. డీ, ఈ గ్రేడ్‌లు వచ్చిన వారు పాస్ అయ్యే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని చెప్పారు. ఇప్పటికే ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రారంభం కాగా కొద్ది రోజుల్లోనే పదో తరగతి వార్షిక పరీక్షలకు సైతం మొదలు కానున్నాయి. పరీక్షలకు జిల్లా విద్యా శాఖ ఇప్పటి నుంచే అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. సమయం దగ్గర పడుతుండడంతో పరీక్ష కేంద్రాలను నిర్ణయించడంతో పాటుగా కేంద్రాల్లో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నారు.

## బిఆర్ఎస్ వ్యూహాత్మక విమర్శలు

- తెలంగాణకు బిజెపి చేసిందేమీ లేదన్న వాదన

**హైదరాబాద్, మార్చి1(శ్రీచక్ర):**

బిజెపి,కాంగ్రెస్‌ల విషయంలో అధికార బిఆర్ఎస్ దూకుడుగా ముందుకు సాగుతోంది. ఈ రెండు పార్టీలను పార్లమెంట్ ఎన్నికల్లో తక్కువ చేసి గెలవాలన్న లక్ష్యంతో సాగుతోంది. పోయిన ఇమేజ్ కాపాడుకోవాలంటే పార్లమెంటులో సీట్లు గెలవాలి. తఇటీవల అవకాశం దొరికితే ఈ రెండు పార్టీలపై విరుచుకు పడుతోంది. అందుకే వాటిని లక్ష్యంగా చేసుకుని మాటల తూటాలు పేల్చుతోంది. కేంద్రం తెలంగాణకు ఏం చేయలేదన్న విమర్శలకు పదను పెట్టింది. 15 లక్షల నగదు.. ఉద్యోగాల భర్తీ ఏమైందని టీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. పనిలో పనిగా ఉద్యోగాల భర్తీపైనే ఎక్కువ ఫోకస్ పెట్టిన గులాబీ దళం బిజెపికి సవాల్ విసురుతోంది. విమర్శలకంటే తమహయాంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రచారం చేస్తున్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేసిందీ వివరిస్తున్నారు. అలాగే బీజేపీని లక్ష్యంగా చేసుకుని వేడి పెంచుతున్నారు. విభజన చట్టంలో ప్రస్తావించిన హామీల అమలుపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. వీరందరికీ ఒకటే సమాధానంగా అభివృద్ధి మంత్రాన్ని వల్లె వేస్తున్నారు బిఆర్ఎస్ నేతలు. కేంద్రంలో రాబోయేది సంకీర్ణ యుగమేనని అందులో బిఆర్ఎస్ పాత్ర గొప్పగా ఉండబోతుందని ఆ పార్టీ నేతలు మరోమారు ఇప్పుడు చెబుతున్నారు. కేంద్రంలో రానున్నది సంకీర్ణ ప్రభుత్వమేనన్నారు. బిఆర్ఎస్ దేశంలో కేంద్రంలో కీలక భూమిక పోషిస్తామంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా సంకీర్ణ ప్రభుత్వాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. గత 25 ఏళ్లుగా కాంగ్రెస్‌కు కేంద్రంలో మెజార్టీ లేదన్నారు. రాబోయే రోజుల్లో సీఎం కేసీఆర్ ఢిల్లీలో చక్రం తిప్పబోతున్నట్లు పార్లమెంట్ ఎన్నికల వేళ పేర్కొన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన హక్కులు, నిధులను సాధించాలంటే ఢిల్లీలో మన బలం చూపించాలనీ పేర్కొన్నారు. మన బలం తెలిసి చక్రం తిప్పగలుగు తామనీ, రాష్ట్ర ప్రయోజనాలు సాధించగలమని పేర్కొన్నారు. కేంద్రంలో మార్పు అన్నది రాజ్యాధికారం కోసమో, పదవుల కోసమో కాదని, దేశ అభ్యున్నతి కోసం అని చెప్పారు. కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టులకు అనుమతుల కోసం అనేక సార్లు కేంద్ర మంత్రులు, అధికారులను కలిశామని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ అనాలోచిత నిర్ణయం వల్ల తెలంగాణ ప్రాజెక్టులకు జాతీయ హోదా రాలేదని విమర్శించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ టీఆర్ఎస్‌ను గెలిపించుకొని పార్టీని మరింత బలోపేతం చేసుకునే దిశగా కృషి చేయాలన్నారు. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు తప్పక గుర్తింపు ఉంటుందని అన్నారు.

## వైకాపాలోకి పులివెందుల టిడిపి నేత

**అమరావతి, మార్చి1(శ్రీచక్ర):**

పులివెందుల టీడీపీ నేత సతీష్‌రెడ్డి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ, 27 సంవత్సరాలుగా తాను టీడీపీ కోసం పని చేశానని, తాను వైఎస్ ఫ్యామిలీని ఇబ్బంది పెట్టినా నన్ను సీఎం జగన్ ఆహ్వానించారని పేర్కొన్నారు. నాతో వైఎస్సార్‌సీపీ నేతలు టచ్‌లోకి వచ్చాక చంద్రబాబు రాయబారం పంపారు. ఇంతకాలం పట్టించుకోని చంద్రబాబు ఇప్పుడు తన స్వార్థం కోసం మళ్లీ రాయబారం చేశారు. చంద్రబాబు నాయకత్వం రోజురోజుకీ దిగజారిపోయింది. ఇప్పుడు టీడీపీలో లోకేష్ పెత్తనమే నడుస్తోంది. సీనియర్లకు గౌరవం లేదు. టీడీపీ ఒక వ్యాపార సంస్థగా మారింది. వైఎస్ ఫ్యామిలీని నేను ఇబ్బంది పెట్టినా జగన్ నా మీద ఎంతో ప్రేమ చూపించారని సతీష్‌రెడ్డి చెప్పారు.

## జనసేనకు చేగొండి గుడ్‌బై

- వైకాపాలో చేరిన సూర్యప్రకాశ్

**గుంటూరు,మార్చి1(శ్రీచక్ర):**

జనసేనకు భారీ షాక్ తగిలింది. ఆ పార్టీని వీడిన చేగొండి సూర్యప్రకాష్ వైఎస్సార్‌సీపీలో చేరారు. శుక్రవారం సాయంత్రం తాడేపల్లిలోని సీఎం కార్యాలయానికి వచ్చిన ఆయన.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జనసేనాని తీరును ఎండగట్టారు. పార్టీ నేతలతో కూడా మాట్లాడే టైం లేదా?.. కనీసం పార్టీ బూత్ కమిటీలను ఏర్పాటు చేయలేరా? అని పవన్‌ను ప్రశ్నించారు సూర్యప్రకాశ్. 'జనసేనలో నేను పని చేసిన ఈ ఆరేళ్లలో అరగంట మాత్రమే నాతో పవన్ మాట్లాడారు. పార్టీని బలోపేతం చేసే ప్రయత్నం ఏమాత్రం చేయకపోగా.. చంద్రబాబును సీఎంను చేయాలనే ఆరాటపడ్డారు. సామాజిక న్యాయం గురించి పవన్‌కు ఏమాత్రం తెలియదు. జనసేనలో మాట్లాడే స్వేచ్ఛ ఉండదని సూర్యప్రకాష్ అన్నారు. ఆయన నాదెండ్ల మనోహర్ చెప్పే మాటలు తప్ప ఎవరి మాటలూ వినరు. సలహాలు సూచనలు ఇవ్వొద్దనే నాయకుడ్ని పవన్నే చూశా. ఇలాంటి వ్యక్తి పార్టీని నడిపేకంటే క్లోజ్ చేసి ఇంట్లో కూర్చుంటే మంచిది. అవసరం ఉన్నంతసేపు హరిరామజోగయ్యని వాడుకున్నారు. టీడీపీతో పొత్తు పెట్టుకున్నాక జోగయ్యను ఎందుకు వదిలేశారు?. ఏం లబ్ది చేకూరటం వలన చంద్రబాబు పంచన చేరారు?.. మాజీ ఎంపీ, కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు హరిరామ జోగయ్య కుమారుడే ఈ సూర్య ప్రకాష్. జనసేనలో గత కొన్నేళ్లుగా కీలక నేతగా వ్యవహరిస్తూ వచ్చారు. ఇక.. పొత్తులో భాగంగా జనసేన తరపున 24 సీట్లు దక్కించుకున్న పవన్‌పై హరిరామ జోగయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్న సంగతి తెలిసిందే.

## సమీపిస్తున్న టెన్త్ పరీక్షల గడువు

**నిజామాబాద్, మార్చి1(శ్రీచక్ర):**

ప్రత్యేక శ్రద్ధపెడితే తప్ప ఈ యేడాది పది గండం విద్యార్థులు గట్టెక్కడం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. విద్యార్థులను అన్ని విధాలుగా సిద్ధం చేస్తున్నామని డీఈవో అన్నారు. జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల కోసం విద్యార్థులను అన్ని విధాలుగా సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అయితే కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉంది. ఎక్కడైతే ఉపాధ్యాయులు లేరో అక్కడికి ఇతర పాఠశాలల నుంచి ఉపాధ్యాయులను కేటాయిస్తున్నాం. విద్యా వలంటీర్ల నియామకం విషయంలో ప్రభుత్వ ఆదేశాల కోసం చూస్తున్నామని అన్నారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యేలా కసరత్తు చేస్తున్నామన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థుల చదువులు వెనకబడ్డాయి. గతంలో కరోనా కారణంగా పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు నిర్వహించకుండానే పాస్ చేశారు. అయితే ఈ విద్యాసంవత్సరం మాత్రం పదో తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో జిల్లాలో పదో తరగతి విద్యార్థులు మాత్రం ఇంకా సిలబస్ పూర్తికాకపోవడం, పరీక్షలకు ఇంకా రెండు నెలల గడువే ఉండడంతో ఏవిధంగా పాస్ అవుతామోనన్న ఆందోళన చెందుతున్నారు. దసరా సెలవులు, ముందస్తు సంక్రాంతి సెలవులతో చదువులు అంతంతమాత్రంగానే జరిగాయి. ఇటీవల ఉపాధ్యాయుల బదిలీల నేపథ్యంలో వార్షిక పరీక్షల షెడ్యూల్ సమీపిస్తున్న వేళ ఫలితాలు ఏవిధంగా వస్తాయోనన్న ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నారు. కరోనా కారణంగా జూన్ 1న మొదలుకావాల్సిన విద్యాసంవత్సరం ఆన్‌లైన్ బోధనకు పరిమితైంది. ఉపాధ్యాయులు బదిలీలతో బిజీగా ఉండడంతో బోధన అంత సవ్యంగా జరగలేదు. బదిలీలు, ముందస్తు సంక్రాంతి సెలవులతో దాదాపు నెలపాటు విద్యార్థులు విద్యాబోధనకు దూరంగా ఉండగా జనవరిలోనే పూర్తి కావాల్సిన సిలబస్ ఇంకా పూర్తికాలేదు. 70 శా తం కూడా సిలబస్ పూర్తికాక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. వార్షిక పరీక్షల గడువు సమీపిస్తున్న వేళ అటు విద్యాశాఖ, ఇటు జిల్లా యంత్రాంగం పదో తరగతివిద్యార్థుల విషయంలో ఎలా ముందుకు వెళతారన్న ఆందోళన నెలకొంది.

# మార్చి 4వ తేదీన కర్నూలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రాక

- రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

**కర్నూలు, మార్చి 1(శ్రీచక్ర):**

రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఈనెల 4 వ తేదీన కర్నూలుకు రానున్న సందర్భంగా భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పరిశీలించారు. శుక్రవారం జగన్నాథగట్టు పై జాతీయ న్యాయ విశ్వ విద్యాలయానికి మార్చి 4వ తేదిన ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ తేజలతో కలిసి హెలిప్యాడ్, వేదిక స్థలాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా హెలిప్యాడ్ లో జరుగుతున్న పనులను పరిశీలిస్తూ హెలిప్యాడ్ లో లెవెలింగ్ చేయించాలని అదే విధంగా హెలిప్యాడ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అవసరమున్న ప్రదేశాలలో బ్యారికేడింగ్ పనులు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పైలాన్ ప్రారంభించే ప్రదేశంలో జరుగుతున్న పనులను పర్యవేక్షిస్తూ పైలాన్ ప్రారంభించే ప్రదేశంలో రోడ్డు మార్గం లెవెలింగ్ చేయించాలని, అదే విధంగా కార్పెట్, వేదిక ఏర్పాటు కూడా చేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ ఉమాపతి, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నిర్మల్ కుమార్, డిపిఓ నాగరాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## అగ్నిప్రమాద బాధిత రైతులకు ఆర్థిక సహాయం




**పెద్దకడబూరు, మార్చి 1 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించి దాదాపు ఆరు లక్షల రూపాయలు ఆస్తి నష్టం సంభవించింది. దీంతో గడ్డివాములు కోల్పోయిన బాధిత రైతులకు ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి తరుపున వైసీపీ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. రైతులు పింజరి ఉచ్చప్ప, పింజరి దస్తగిరి, పించరి ఉసేని, బోయ ఈరన్న, బోయ నాగేష్, పింజరి బుడ్డన్నలకు ఒక్కొక్కరికి 5 వేల రూపాయలు చొప్పున మొత్తం రూ. 30 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్య పడొద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ దస్తగిరి, దొడ్డిమేకల సర్పంచ్ చంద్రశేఖర్, వైసీపీ నాయకులు వరస్వామి, ఈరన్న, సత్య, వెంకటేశ్, రంగన్న, భీమన్న, రంగస్వామి, నల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ లలో పేరు, లొకేషన్ మార్పు ప్రతిపాదనలను పంపుతున్నాం

- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



**కర్నూలు, మార్చి 1(శ్రీచక్ర):**

పోలింగ్ స్టేషన్లకు పేరు, లొకేషన్ మార్పు, యాగ్జిలరీ పోలింగ్ స్టేషన్ లకు సంబంధించి ప్రతిపాదనలను సీఈవోకు పంపుతున్నామని జిల్లా కలెక్టర్ డా జి.సృజన రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియచేశారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఓటర్ల జాబితా,పోలింగ్ స్టేషన్ లలో సదుపాయాలు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ ల పేరు మార్పు, లొకేషన్ మార్పు,యాగ్జిలరీ పోలింగ్ స్టేషన్ లకు సంబంధించిన ప్రతిపాదనలు శుక్రవారం సీఈవో కు పంపనున్నామని, ఇందుకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ రోజు (గురువారం) సాయంత్రం లోపు తనకు తెలియచేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని టీములు ఏర్పాటుచేసి, శిక్షణ కూడా ఇచ్చామని వివరించారు..నోటిఫికేషన్ వచ్చిన 3 రోజులకు పోలింగ్ స్టేషన్ లలో వల్నరబిలిటీ మ్యాపింగ్ ఎన్నికల కమిషన్ కు సమర్పించాల్సి ఉన్నందున ఈ ప్రక్రియ ను కూడా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించిన తర్వాత తొలగింపుల ప్రక్రియ ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. సీజనల్ గా మైగ్రేషన్ వెళుతూ మళ్లీ వచ్చేవారిని ఓటర్ జాబితా నుండి తొలగించడం లేదని కలెక్టర్ తెలిపారు.పత్రికల్లో వచ్చిన వ్యతిరేక వార్తలను పరిశీలించి, అందుకనుగుణంగా తీసుకున్న చర్యల గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరాలు ఇవ్వడం జరిగిందన్నారు..ఇటీవల పోలింగ్ స్టేషన్ లలో సదుపాయాల గురించి వచ్చిన వ్యతిరేక వార్తలను కూడా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు..ఒకే లొకేషన్ లో 4,5 పోలింగ్ స్టేషన్ లు అన్నింటికీ ఒక ర్యాంప్ సరిపోయే విధంగా ఉంటే ఒకటే ఏర్పాటుచేయడం జరుగుతోందన్నారు..ఎక్కడైనా ర్యాంప్, టాయిలెట్స్ రన్నింగ్ వాటర్ లేకపోతే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో డిఆర్ఓ కె మధుసూదన్ రావు,బిజెపి పార్టీ ప్రతినిధి సాయి ప్రదీప్,ఇండియన్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి జాన్ విల్సన్ , టిడిపి పార్టీ ప్రతినిధి రాజు,బిఎస్పి పార్టీ ప్రతినిధి అరుణ్ కుమార్, సిపిఎం పార్టీ ప్రతినిధి రాజశేఖర్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## టీజీ భరత్‌పై 30 ఏళ్ల తర్వాత తప్పుడు ప్రచారాలు.. దళిత జేఏసీ నాయకులు

- ఎన్నికల సమయంలోనే అసత్య ఆరోపణలు



**కర్నూలు, మార్చి 1(శ్రీచక్ర):**

కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్‌పై అసత్య ఆరోపణలు చేస్తే సహించబోమని టీడీపీ కర్నూలు దళిత జేఏసీ నాయకులు మండిపడ్డారు. ధర్నా చౌక్ వద్ద దళిత జేఏసీ ఆధ్వర్యంలో నేతలందరూ శుక్రవారం నిరసన చేపట్టారు. కర్నూలు మండలం మామిదాలపాడు గ్రామంలోని 231/1 సి సర్వే నంబర్‌లో 33 సెంట్ల స్థలం తమ నాయకుడు టీజీ భరత్‌కు చెందినదని తెలిపారు. అయితే ఈ స్థలాన్ని టీజీ భరత్ అక్రమంగా రిజిస్టర్ చేసుకున్నారని కొందరు వ్యక్తులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. టీజీ భరత్‌కు ఇతరుల ఆస్తులు అక్రమంగా తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. టీజీ భరత్ ఈ స్థలాన్ని 30 సంవత్సరాల క్రితం కొన్నారని వెల్లడించారు. రిజిస్ట్రేషన్ పూర్తయి కూడా 30 ఏళ్లయిందన్నారు. కర్నూలులో టీజీ కుటుంబం నిజాయితీ ఏంటో అందరికీ తెలుసని.. వాళ్లు అక్రమాలు, అన్యాయాలు చేయరని అన్నారు. 30 ఏళ్ల క్రితం రిజిస్టర్ అయిన ఈ స్థలంపై.. ఇప్పుడు వచ్చి అబద్దాలు ప్రచారం చేయడం తగదన్నారు. ఆ స్థలం మీదే అయితే కోర్టుకు వెళ్లాలని.. కోర్టు ఖర్చులు కూడా టీజీ భరత్ చెల్లిస్తారని అన్నారు. అప్పుడు కోర్టులోనే నిజనిజాలు తేలుతాయన్నారు. డబ్బుల కోసమే బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. ఎన్నికల సమయంలో టీజీ కుటుంబంపై ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. టీజీ భరత్ నిత్యం ప్రజల్లో ఉంటూ.. వారి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. టీజీ భరత్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని నాయకులే తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారని మండిపడ్డారు. కర్నూలు నియోజకవర్గం నుంచి టీజీ భరత్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. కేవలం ఎన్నికలు వస్తున్నాయన్న నేపథ్యంలోనే ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజమైన ఆధారాలుంటే కోర్టులో తేల్చుకోవాలని హితవు పలికారు. స్వార్థ ప్రయోజనాల కోసం టీజీ భరత్‌పై బురదజల్లితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. దళితుల శ్రేయోభిలాషి టీజీ భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, జనసేన ఇంచార్జి ఆర్షద్, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసెట్టి శ్రీనివాసులు, దళిత నాయకులు దేవా, గున్నామార్క్, పోతురాజు రవికుమార్, పాల్ రాజ్, రాజ్ కుమార్, జూటూరు రవి, సురేంద్ర, పవన్ సాయి, చినమ్మి, ఈశ్వర్, అనిత, పెంచలయ్య, యేసు, శివ, కన్న, శ్యామ్, శారద, భాస్కర్, శ్రీను, భాస్కర్, శాంతమ్మ, చిట్టెమ్మ, తదితరులు పాల్గొన్నారు. దళిత నాయకులు పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ వినతి



**పెద్దకడబూరు, మార్చి 1 (శ్రీచక్ర) :**

ఉత్తరప్రదేశ్ లోని సిబారలో పార్కు దగ్గర భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటులో అగ్రవర్ణాలు దళితులపై దాడులు నిర్వహించారని, ఇందులో అదే గ్రామానికి చెందిన సురేష్ అనే 17 ఏళ్ల బాలుడిపై పోలీసులు కాల్చి చంపడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కురువ గుడిసె నరశింహులు, ఐఎన్ టీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు బొగ్గుల జోసఫ్, మండల నాయకులు ఆనందరాజు, నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఈ సంఘటనను నిరసిస్తూ పెద్దకడబూరు గ్రామంలోని మండల తహసీల్దార్ కార్యాలయంలో వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 76 ఏళ్లు కావస్తున్నా నేటికీ దళితులపై దాడులు ఆగడం లేదని ఆరోపించారు. దేశంలోనే అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ లో ఇలాంటి సంఘటనలు జరగడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. తక్షణమే ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించి పోలీసు కాల్పుల్లో మృతి చెందిన సురేష్ కు 50 లక్షల ఎక్స్ గ్రేషియో ఇవ్వాలని, నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ డిప్యూటీ తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజినయ్య, లాజర్, గమ్మల రాజన్న పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన అవసరం




**పెద్దకడబూరు, మార్చి 1 (శ్రీచక్ర) :**

ప్రతి ఒక్కరికీ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన చాలా అవసరమని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ రంగప్ప స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దకడబూరు గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ రంగన్న అధ్యక్షతన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా ఏపీజీబీ మేనేజర్ రంగప్ప ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ మానవ జీవితంలో బ్యాంకు లావాదేవీలు, బ్యాంకింగ్ సేవల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీనిలో భాగంగానే విద్యార్థి దశలోనే బ్యాంకు వ్యవహారాలు, బ్యాంకు సేవలు గురించి అవగాహన చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యాపక సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీశైలానికి శివస్వాములు పాదయాత్ర

**పెద్దకడబూరు, మార్చి 1 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని పీకలపెట్ట, పెద్దకడబూరు గ్రామాలలో శివదీక్ష బూనిన శివస్వాములు శుక్రవారం పాదయాత్ర ద్వారా శ్రీశైలానికి బయలుదేరారు. శివస్వాములు ఇరుముడి తలపై ధరించి ఆయా గ్రామాలలో ప్రధాన రహదారుల వెంబడి చిన్నారులు, మహిళలు కలసాలతో బ్యాండు మేళాల మధ్య ఊరేగింపుగా వెళ్లారు. ఓం నమశ్శివాయ నినాదాలతో, శివనామ స్మరణతో అత్యంత భక్తిశ్రద్ధలతో శివస్వాములు శ్రీశైలానికి తరలి వెళ్లారు.







email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర


# యర్రగొండపాలెంలో ప్రారంభమైన ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు

**యర్రగొండపాలెం, మార్చి 01(శ్రీచక్ర) :**

యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఒక్క నిమిషం నిబంధన అమలు ఉండడంతో విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. పోలీసు, ఇంటర్మీడియట్ పరీక్ష నిర్వాహకులు విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించి ఎగ్జామ్స్ సెంటర్లోకి అనుమతిస్తున్నారు. మాస్ కాఫీయింగ్ జరగకుండా అధికారులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు.



## మన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం




**ప్రొద్దుటూరు, మార్చి 1 (శ్రీచక్ర):**

మా దగ్గరలో ఉన్న పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానిక నెహ్రూరోడ్డులోని శ్రీ వేదవ్యాస డిగ్రీ కాలేజి ఎన్.ఎస్.ఎస్. యూనిట్ – 1 ఆధ్వర్యంలో శుక్రవారం మొదటి రోజు పెద్దశెట్టిపల్లి గ్రామంలో విద్యార్థిని, విద్యార్థులు స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యాన్ని పరిరక్షించుకుందామని కరస్పాండెంట్ నాగేశ్వర రెడ్డి అన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గ్రామంలోని ప్లాస్టిక్, హానికర వ్యర్థాలను సేకరించి వాటిని పంచాయితీలోని క్లీనింగ్ విభాగానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామలక్ష్మి రెడ్డి విద్యార్థులకు పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. అలాగే కళాశాల ప్రెసిడెంటు జి. సుదర్శన రెడ్డి మాట్లాడుతూ గ్రామం మొత్తం శుభ్రం చేయడంలో విద్యార్థులు కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమములో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు కె. నాగరాజ, ఎస్.పి. యాసిన్, ఓబులరెడ్డి, అధ్యాపకులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో మరిన్ని అభివృద్ధి పనులకు భూమి పూజ

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి






**ప్రొద్దుటూరు, మార్చి 1 (శ్రీచక్ర):**

ప్రొద్దుటూరు పరిధిలో శుక్రవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బాలాజీ నగర్ 2 లో సిసి రోడ్డు, కాల్వల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం హౌసింగ్ బోర్డు నందు కాల్వల నిర్మాణానికి 1.40 కోట్ల రూపాయల వ్యయంతో కాల్వల నిర్మాణానికి, అదేవిధంగా ఆర్డీవో ఆఫీసు సమీపంలో ఆర్చి నిర్మాణానికి 40 లక్షల రూపాయల వ్యయంతో భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో 30 సంవత్సరములు పాటు టిడిపి నాయకులు అధికారంలో వుండి కూడా అభివృద్ధి చేయలేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పట్టణాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి పథంలోకి తీసికొని వచ్చామని వివరించారు. వారు అభివృద్ధి చేయక పోగా తిరిగి తనను విమర్శించడం సరికాదన్నారు. టిడిపి నాయకులు వారి ఆలోచనలు మార్చుకొని ప్రజలకు సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి, గోపవరం సర్పంచ్ మోషా, మాజీ సర్పంచ్ దేవీ ప్రసాద్ రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు మూడున రాష్ట్ర స్థాయి వైద్యుల సమావేశం

- ఐఎంఏ ప్రెసిడెంట్ జివి జి.మహేష్

**ప్రొద్దుటూరు, మార్చి 1 (శ్రీచక్ర):**



రాష్ట్ర స్థాయి వైద్యుల సమావేశం ఈనెల మూడవ తేదీన ప్రొద్దుటూరు లో జరపనున్నట్లు ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ జివిజి మహేష్, కార్యదర్శి డాక్టర్ హరీష్ కుమార్ లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఐఎంఎ హాలులో వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణ సమీపంలోని డాక్టర్ త్యాగరాజరెడ్డి కళ్యాణ మండపం నందు ఆదివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జోన్ 3 ప్రాంతీయ వార్షిక సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతీ మూడు సంవత్సరాలకు ఒకసారి వైద్యుల ధృవపత్రాలు పునరుద్ధరణ చేయించుకోవాల్సి వుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో వైద్యులు వృత్తి పరంగా ఎదుర్కొంటున్న పలు విషయాలను చర్చిస్తామన్నారు. వైద్య నిపుణులు సూచనలు సలహాలు కూడా స్వీకరించేందుకు చక్కని వేదికగా ఆదివారం జరిగే సమావేశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పరిశోధనలతో పటిష్ట అవకాశాలు

- డాక్టర్ కొండలరావు

**ప్రకాశం జిల్లా బ్యూరో, మార్చి 01(శ్రీచక్ర) :**



పరిశోధనలతో డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీలలో పటిష్టమైన అవకాశాలు ఏర్పడతాయని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గ్రంథాలయ విభాగం ఆచార్యులు డాక్టర్ దేవరపల్లి కొండలరావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రీసెర్చ్ సెట్-2024 విడుదలైన నేపథ్యంలో శుక్రవారం ఒంగోలు జానుడి- సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ లో రీసెర్చ్ సెట్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి జానుడి డైరెక్టర్ డాక్టర్ నూకతోటి రవికుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా డాక్టర్ కొండలరావు పాల్గొని ప్రసంగించారు. రీసెర్చ్ సెట్ ద్వారా రాష్ట్రంలోని అనేక విశ్వవిద్యాలయాలలో పిహెచ్డి కోర్సులలో చేరేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. పరీక్షలు ఏప్రిల్ లో ఉంటాయని, రెండు విభాగాలుగా పరీక్ష నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వివిధ విదేశీ యూనివర్సిటీలతో ఎంఓయూ కుదుర్చుకొని పరిశోధనలలో విద్యార్థులను తీర్చి దిద్దుతున్నదని అన్నారు. ఈ మేరకు ఏపీ ఆర్ సెట్ నోటిఫికేషన్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, ఔత్సాహిక పరిశోధకులు పాల్గొన్నారు.

## అమెరికాలో సిద్ధమవుతున్న చీరాల గోటి తలంబ్రాలు

**చీరాల, మార్చి 01(శ్రీచక్ర) :**



చీరాల రఘురామ భక్తసేవా సమితి ఆధ్వర్యంలో భద్రాచలం సీతారాముల వారి కళ్యాణానికి సమర్పించే గోటితో వలిచే కోటి తలంబ్రాలు ప్రక్రియ చివరి దశకు చేరుకుంది.ఈ సందర్భంగా అమెరికాలో ఉన్న తెలుగు వారు కొరియర్ ద్వారా చీరాల నుంచి ఒడ్లును సేకరించి తలంబ్రాలను సిద్ధం చేస్తున్నారు.తెలుగు రాష్ట్రాలతో పాటు బెంగళూరు, చెన్నై వంటి ప్రాంతాలలో కూడా గోటి కోటి తలంబ్రాలను ప్రజల సిద్ధం చేస్తున్నారని చీరాల రఘురామ భక్త సేవా సమితి చైర్మన్ బాల కేశవులు తెలిపారు. అన్ని ప్రాంతాల్లో సిద్ధం చేసిన తలంబ్రాలను మరలా చీరాల తీసుకువచ్చి ఇక్కడ నుంచి మూటలు కట్టుకొని నేరుగా భద్రాచలం తీసుకువెళ్తామని వెల్లడించారు.ఈ మహా కృతవును పదేళ్లగా చీరాలలో చేపడుతున్నామన్నారు.

## టిడిపి-జనసేన కలయికలో భాగంగా గూడూరి ఎలక్షన్ బాబు




**ఎర్రగొండపాలెం, మార్చి 01(శ్రీచక్ర) :**

ఎర్రనపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబును అధిక మెజారిటీతో గెలిపిస్తామని జనసేన పార్టీ పుల్లలచెరువు మండల కన్వీనర్ కొఠారి. అచ్చయ్య స్పష్టం చేశారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయనను జనసేన పార్టీ కన్వీనర్ ఆధ్వర్యంలో ఎరిక్షన్ బాబుకు అధిష్టానం టికెట్ ఖరారు చేయడంతో ఆయనను కలిసి పూలమాలలు వేసి, బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, నియోజకవర్గ ఇన్చార్జి గౌతమ్ రాజు ఆదేశాల మేరకు ఎరిక్షన్ బాబును ఈసారి ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో టిడిపిని గెలిపిస్తామని అన్నారు. నారా లోకేష్ బహిరంగ సభను జయప్రదం చేస్తామన్నారు. జనసేన పార్టీ నాయకులు ఆర్మీ బుజ్జి, పసుపులేటి బుజ్జి, వెంకీ, మర్రి వేముల నుంచి సిద్ధి వెంకట లక్ష్మయ్య ఐటివరం నుంచి గాజుల కొండలు, మేరి బాబు,సిద్ధన పాలెం నుండి రామయ్య, ముటుకుల శ్రీను,నరసింహ రావు,పోసాని నాగరాజు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## యర్రగొండపాలెం గడ్డ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్డా ఇది మరో పులివేందుల తాటిపర్తి చంద్రశేఖర్







**ఎర్రగొండపాలెం, మార్చి 01(శ్రీచక్ర) :**

యర్రగొండపాలెం పట్టణములోని మాచర్ల రోడ్డు లో గల యర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయ కర్త తాటిపర్తి చంద్రశేఖర్ నివాసము దగ్గర యర్రగొండపాలెం పట్టణములోని పోలింగ్ బూత్ లు 18 వ పోలింగ్ బూత్ నుంచి 35 వ పోలింగ్ బూత్ ల బూత్ కన్వీనర్ ల సచివాలయ కన్వీనర్ల మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా గౌరవ యర్రగొండపాలెం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొనారు రాబోయే ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమరశంఖం మోగించాలని తెలిపి దిశానిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు సచివాలయ కన్వీనర్ లు బూత్ కన్వీనర్ లు కో కన్వీనర్ లు గృహ సారధులు వివిధ విభాగాల అధ్యక్షులు జిల్లా స్థాయి పదవులు ఉన్న వారు నాయకులు కార్యకర్తలు అందరు పాల్గొన్నారు.

## సమాజం సమతుల్యత కావాలంటే పేదలకు సహాయం అందించాలి: సమాజ సేవకుడు మారెళ్ల సుబ్బారావు




**ప్రకాశం జిల్లా బ్యూరో, మార్చి 01(శ్రీచక్ర) :**

సమాజం సమతుల్యత కావాలంటే పేదలకు సహాయం అందించాలనీ, తద్వారా అభివృద్ధిలో వారు భాగస్వామ్యం ఉంటుందని సమాజ సేవకుడు మారెళ్ళ సుబ్బారావు అన్నారు. సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష ఆధ్వర్యంలో చిన్నారులకు ఇంటి నిర్మాణం కొరకు దాతల ప్రహస భారతీయుడు విజయ్ కుమార్ సహకారంతో రూ.37500 ఆర్థిక సాయం శుక్రవారం ట్రస్ట్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కార్యదర్శి షేక్ సర్ధార్ భాష మాట్లాడుతూ.. బేస్తవారిపేట మండలం జగ్గంభట్ల క్రిష్ణాపురం గ్రామానికి చెందిన ముగ్గురు చిన్నారులు భావన(13) యశ్వంత్ (11) కీర్తిన(9)లు ఊహ తెలిసేలోపే తల్లితండ్రులు దూరమై అనాధలుగా మారారన్నారు. అక్క భావన పొలం కూలి పనులకు వెళుతూ కుటుంబ భారం మోస్తుందన్నారు. ఈ అనాధ చిన్నారులకు కాసింత గూడు కోసం తమని వేడుకుందన్నారు. దాతల సాయంతో ఈరోజు ఆర్థిక సహాయం అందించామన్నారు. ఇంతే కాకుండా ఇకపై ఈ చిన్నారుల చదువుకి తాము పూర్తిగా ఆర్దికంగా అండగా ఉంటామని తెలిపారు. ఈ సేవ కార్యక్రమంలో మండవ లావణ్య,, కోచూరి శ్రీదేవి. నేరెళ్ల శ్రీనివాసరావు. తదితరులు పాల్గొన్నారు.

రాజమండ్రి/నెల్లూరు
శ్రీచక్ర
శనివారం ၊ మార్చి ၊ 02 ၊ 2024
Saturday ၊ 02 ၊ March ၊ 2024
email: sreechakratelugu@gmail.com


# సాంప్రదాయ పార్టీలకు బిన్నంగా ముందుకు సాగుతున్న "బీసివై"





- పార్టీకి మద్దత్తు ఇవ్వడిం!
- బీసివై పార్టీ ఇంచార్జి శ్రీనివాస్ యాదవ్
- రామచంద్రపురంలో "బీసివై" పార్టీ కార్యాలయం ప్రారంభం

**రామచంద్రపురం, మార్చి1(శ్రీచక్ర) :**

సాంప్రదాయ ప్రాంతీయ పార్టీలకు బిన్నంగా ముందుకు కొనసాగుతున్న బీసివై పార్టీకి నియోజకవర్గ ప్రజలు మద్దత్తు ఇవ్వాలని ఆపార్టీ ఇంచార్జి బర్ల శ్రీనివాస్ యాదవ్ కోరారు. ఈమేరకు శుక్రవారం రామచంద్రపురం పట్టణంలో భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) కార్యాలయాన్ని బర్ల అచ్చాయమ్మ చేతులు మీదుగా ప్రారంభించి నట్లు శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. రామచంద్రపురంలో పట్టణ ప్రధాన రహదారికి చేరువలో ఉన్న జాన్ విక్టర్ నందా చర్చి కాంపౌండ్ కి సమీపంలో కార్యాలయం అందరికీ అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసినట్లు శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో నియోజకవర్గంలోని ప్రజలందరికీ తాను అందుబాటులో ఉండే విధంగా రామచంద్రపురం పట్టణం నడిబొడ్డులో తన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి అందుబాటులో ఉండేలా చేయడం జరిగిందని అన్నారు. తన అనుచరుగణం, బంధుమిత్ర సపరివారంతో కలసి ఈ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. తమ పార్టీ కార్యాలయాన్ని సందర్శించేందుకు పార్టీ కార్యకర్తలతో పాటు నియోజకవర్గ పురజనులు అందరూ ఆహ్వానితులేనని ఆయన అన్నారు. కావున పట్టణవాసులు తమ భారత చైతన్య యువజన పార్టీ కార్యాలయానికి విచ్చేసి ఎల్లవేళలా ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోవచ్చుని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. అలాగే గత 40 రోజులుగా బీసీవై పార్టీ 2 ప్రచార ఆటోలను ప్రతి దినం రామచంద్రపురం నియోజకవర్గంలోని వివిధ పల్లె ప్రాంతాలకు పంపించి ఎన్నికల ప్రచారం జరిపిస్తున్నట్లు ఆయన తెలిపారు. సాంప్రదాయ ప్రాంతీయ పార్టీలకు భిన్నంగా ముందుకు సాగుతున్న బీసీవై పార్టీ యువజన నాయకత్వానికి ఓటర్లంతా మద్దతు పలికి నిస్వార్ధమైన అభివృద్ధితో కూడిన పాలన కోసం మన ఎన్నికల గుర్తైన "చెరుకు రైతు" కు తమ అమూల్య మైన ఓట్లు వేసి గెలిపించవలసిందిగా ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ నియోజకవర్గ ప్రజలను అభ్యర్థించారు.

# ఆల్ టైం రికార్డ్..

**80 లక్షలకు కూనవరం-రుద్రంకోట రేవు వేలంపాట**





**చింతూరు, మార్చి1(శ్రీచక్ర) :**

కూనవరం-రుద్రంకోట రేవు వేలంపాట 80 లక్షలకు వెళ్లి ఆల్ టైం రికార్డ్ సృష్టించింది. ఈ రేవు వేలంపాట ఎనభై లక్షలకు వెళ్లడం పై స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం కూనవరం పంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ అధికారులు,ప్రజా ప్రతినిధుల సమక్షంలో కూనవరం-రుద్రంకోట రేవు వేలంపాట నిర్వహించడం జరిగింది. 16 మంది పోటీ దారులు ఈ వేలంపాటలో పాల్గొనడం జరిగింది.రేవు వేలంపాటను 80 లక్షలకు విఆర్ పురం మండలం పోచవరం గ్రామానికి చెందిన వాళ్ళ బాపూజీ దక్కించుకున్నారు.గత ఏడాది 2023-2024 కు ఈ రేవు వేలంపాట 36 లక్షల 30 వేలకు వెళ్ళింది. 2022-2023 లో రేవు వేలంపాట ఆరు నెలలకు గాను 19లక్షల 5వేల రూపాయలకు వెళ్ళింది. ఈ ఏడాది వేలంపాట పోటీదారుల మధ్య పోటీ ఎక్కువై 80 లక్షలు వెళ్లి ఆల్ టైం రికార్డును సృష్టించింది.వేలంపాటకు వచ్చిన పంచాయతీ అధికారులు,ప్రజాప్రతినిధులు 80 లక్షల దాక వేలంపాట వెళ్లడం పై ఆశ్చర్యం వ్యక్తం చేసారు.కూనవరం-రుద్రంకోట రేవు వేలంపాట ఇన్ని లక్షలకు వెళ్లడం పై స్థానికులు సైతం అవక్కయ్యారు.

**నియమ నిబంధనలు.. పాటించాలి: సెక్రటరీ కె సురేష్ కుమార్**

రేవు వేలంపాటను దక్కించుకున్న వ్యక్తి నియమ నిబంధనలు పాటించాలని కూనవరం పంచాయతీ కార్యదర్శి కె సురేష్ కుమార్ అన్నారు.వేలంపాట దక్కించుకున్న వ్యక్తి 24 గంటల్లోపు వేలంపాట పలికిన ధరలో సగం డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.మిగతా డబ్బులు ఆరు వాయిదాలలో చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం ఒక మనిషికి 40రూపాయలు, ద్విచక్ర వాహనానికి 50రూపాయలు చొప్పున వసూళ్లు చేయాలని తెలిపారు.

# ముఖ్య నాయకులు వైసిపికి రాజీనామా



**ఉదయగిరి/వరికుంటపాడు, మార్చి 1(శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండలంలో వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు వ్యక్తిగత కారణాలతో వైసీపీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా మాజీ సొసైటీ అధ్యక్షులు కామేపల్లి వెంకటరత్నం, మాజీ మండల కన్వీనర్ బాల్ గురువారెడ్డి తదితరులు మాట్లాడుతూ వైయస్సార్ సిపి పార్టీ ఆవిర్భావం నుంచి మండలంలో పార్టీ అభివృద్ధి అహర్నిశలు కష్టపడి పని చేశామని తెలిపారు. కానీ ప్రస్తుతం మండలంలోని ముఖ్య నాయకులు మరియు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు కలిసి వైయస్సార్సీపీకి రాజీనామా చేస్తున్నామని అన్నారు. శనివారం నాడు నెల్లూరులో పెద్దలు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరులోని వి పి ఆర్ కన్వెన్షన్ హాల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకోనున్నామని అన్నారు. అనంతరం వరికుంటపాడు మండలంలో భవిష్యత్తులో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభలో మండలంలోని 24 పంచాయతీల్లో తమ అనుచర వర్గం దాదాపుగా 1000 నుంచి 3000 పై చిలుకు వైసీపీ నాయకులు కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేరుతారని తెలిపారు. అంతేకాకుండా జరగబోయే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థిని నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ మండలంలో వచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగవరపు పుల్లయ్య గుంటుపల్లి నాగభూషణం,మాజీ జడ్పిటిసి భోగినేని శ్రీనివాసులు, సర్పంచులు ఏనుగు వెంకటేశ్వర్ రెడ్డి, పాలకొల్లు ఉమామహేశ్వరి, వైసీపీ సీనియర్ నాయకులు పాలకొల్లు భాస్కర్ రెడ్డి, కాలే రమేష్, మండల వైసీపీ యువత అధ్యక్షుడు, మాజీ జెసిఎస్ కన్వీనర్ దుగ్గినేని వెంకటేష్, నాగిరెడ్డి, లక్ష్మీనరసయ్య, పోలుబోయిన బాబు ,శేషం ప్రసాద్( స్కూల్ చైర్మన్ జంగం రెడ్డిపల్లి) ఎల్లారెడ్డి, చంచల పెద్ద కొండయ్య తదితరులు ఉన్నారు.

## టెన్త్ పరీక్షలకు సన్నాహాలు

**కామారెడ్డి, మార్చి 1(శ్రీచక్ర) :**

రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి ఫలితాల్లో జిల్లా వెనుకబాటులోనే ఉంది. ఈసారి జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెరిగేలా మొదట్నుంచి యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకున్నది. పారదర్శకంగా పరీక్షలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మాస్ కాపీయింగ్‌కు చోటు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ ఉన్నతాధికారులు సైతం మార్గదర్శకాలు వెలువరించారు. మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పకడ్బందీగా పదో తరగతి పరీక్షల ప్రక్రియను పూర్తి చేయాలన్న సంకల్పంతో జిల్లా విద్యా శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. జిల్లాలో పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా పరీక్షలు నిర్వహిస్తాము. కరోనానిబంధనలతో ప్రశాంత వాతావరణంలో పరీక్షలను పూర్తి చేసేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సారి ప్రైవేటు స్కూళ్లకు సైతం పరీక్ష కేంద్రాలకు అనుమతి ఇచ్చారు. పదో తరగతి పరీక్షలకు హాజరుకానుండగా ఇందులో బాలికలే ఎక్కువ మంది ఉన్నారు.

# వైసీపీ నుంచి టిడిపిలోకి భారీగా చేరికలు

- తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ మాలకొండ రాయుడు, స్థానిక నాయకులు దమ్ము పెద్దయ్య ఆధ్వర్యంలో






**ఉదయగిరి/వరికుంటపాడు, మార్చి 1(శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండలంలోని తిమ్మారెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మండల ప్రధాన కార్యదర్శి షేక్ మాలకొండ రాయుడు స్థానిక గ్రామ సీనియర్ నాయకులు దమ్ము పెద్దయ్య ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టిడిపిలోకి చేరిన పలువురు నాయకులు కార్యకర్తలు. ఈ సందర్భంగా మాజీ మండల ప్రధాన కార్యదర్శి షేక్ మాలకొండ రాయుడు స్థానిక గ్రామ సీనియర్ నాయకులు దమ్ము పెద్దయ్య మాట్లాడుతూ తిమ్మారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలోని వైసీపీ నాయకుల ముఖ్య బందు వర్గానికి చెందిన బంధు వర్గానికి చెందిన నాయకులు కార్యకర్తలు దాదాపుగా 30 కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు అని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో స్థానికంగా ఉన్న మండల నాయకులు తీరును తీవ్రంగా బాధించిందని అందువల్లనే వైసీపీ పార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేరారని తెలిపారు. చేరినటువంటి ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ వెంగళరావు, దమ్ము మల్లికార్జునరావు, సత్తినేని పెద్ద శివరామయ్య, బడే, షేక్ ఖాజావలి, షేక్ మొహిద్దిన్, షేక్ రసూల్, షేక్ గౌస్, షేక్ మా భాష, షేక్ మస్తాన్, షేక్ గౌస్, తదితరులు ఉన్నారు.

## రామచంద్రపురంలో స్ట్రాంగ్ రూములు పరిశీలించిన అధికారులు



**రామచంద్రపురం, మార్చి1(శ్రీచక్ర) :**

రామచంద్రపురం నియోజక వర్గంలో ఎన్నికల ఏర్పాట్లులో భాగంగా పట్టణంలో గల వి ఎస్ ఎం కళాశాలలో స్ట్రాంగ్ రూమ్ లను అధికారులు పరిశీలించారు. శుక్రవారం రామచంద్రపురం విఎస్ఎం కాలేజీలో స్ట్రాంగ్ రూములు తోపాటు ఇతర అవసరాలను ఆర్డీవో సుదాసాగర్ , సర్కిల్ ఇనస్పెక్టర్ పి. దొరరాజు,ఎస్ఐ సురేష్ బాబు, తహశీల్దార్, కళాశాల వైస్ ప్రెసిడెంట్ ఎం ఎస్ ఎన్ మూర్తి , రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీగా అక్రమ మద్యం పట్టివేత



**ఉదయగిరి/వరికుంటపాడు, మార్చి 1(శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీలో 131 లిక్కర్ బాటిల్స్, ఒక ద్విచక్ర వాహనంను స్వాధీనపరుచుకున్న ఎస్సై కే తిరుపతయ్య. ఎస్సై తిరుపతయ్య తెలిపిన వివరాలు మేరకు ప్రకాశం జిల్లా పామూరు మండలంలో గతంలో మద్యం దుకాణంలో సేల్స్ మాన్ గా పనిచేస్తున్న సయ్యద్ గఫూర్ శుక్రవారం నాడు ఉదయం ప్రకాశం జిల్లా పామూరు మండలం నుండి వరికుంటపాడు మండలంలోని గొల్లపల్లి గ్రామం రోడ్డు మార్గం ద్వారా కాంచెరువు కు స్కూటీ పై 131 మద్యం బాటిల్స్ తరలిస్తుండగా 131 మద్యం బాటిల్స్ ,ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని సయ్యద్ గఫూర్ పై కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లోకసాని ప్రసాదు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శనివారం | మార్చి | 02 | 2024
Saturday | 02 | March | 2024
email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర
వెస్ట్ గోదావరి/తిరుపతి


# గ్రామాల్లో ప్రజా పోరు యాత్ర

**తాడేపల్లిగూడెం, మార్చి 01(శ్రీచక్ర) :**

ప్రజాభౌరులో భాగంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలంలో ని ప్రత్తిపాడు అలంపురం రాచర్ల వల్లూరుపల్లి గ్రామాలలో ప్రజా పోరుయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నియోజవర్గ కన్వీనర్ ఈతకోట భీమశంకర రావు (తాతాజీ) పెంటపాడు మండల అధ్యక్షుడు ప్రసాద్ గారు ప్రజా పోరు కో కన్వీనర్స్ మారిసెట్టి నరసింహమూర్తి,ఆరాధ్యుల అంజి, ప్రధాన కార్యదర్శి ఇమ్మంది శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అన్నవరం, బాలాజీ తోట రామచంద్రరావు, యగ్గిన సాయి, కట్టంగ శ్రీనివాస్, కొడవలూరు సత్యనారాయణ, లడ్డు గంగరాజు, అందుబాటులో ఉప్పలపాటి సురేంద్ర కుమార్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జట్లపాలెంలో వాలంటీర్లకు సత్కారం



**తాడేపల్లిగూడెం, మార్చి 1(శ్రీచక్ర) :**

పెంటపాడు మండలం జట్లపాలెం గ్రామ సచివాలయంలో శుక్రవారం పెంటపాడు మండలం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కట్టుబోయిన కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ వాలంటీర్లను సన్మానించారు. వాలంటీర్లు సేవలను గుర్తిస్తూ వైకాపా ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్ర అవార్డులతో సత్కరిస్తున్నారు. ఈ సందర్భంగా జట్లపాలెం గ్రామంలో పనిచేస్తున్న 18 మంది వాలంటీర్లు సేవా మిత్ర అవార్డులు అందుకున్నారు. ఈ అవార్డు క్రింద ప్రభుత్వం నుంచి 15 వేల రూపాయలు నగదు ప్రోత్సాహకంతో పాటు సర్టిఫికెట్, మెడల్ అందుకున్నారు. ఈ అందర్నీ శుక్రవారం గ్రామ సచివాలయంలో కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వాలంటీర్లు వారధులు లాంటి వారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వాలంటీరు, సచివాలయం వ్యవస్థలు నేడు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. అనేక రాష్ట్రాల్లో ఈ విధానాలు ప్రవేశపెట్టేందుకు ఆయా ప్రభుత్వాలు ప్రయత్నించడం మనందరికీ గర్వకారణమన్నారు. రాష్ట్రంలో మళ్లీ వైకాపా ప్రభుత్వం ఏర్పడితేనే వాలంటరీ వ్యవస్థ కొనసాగుతుందని, ఈ విషయాన్ని ప్రజలకు కూడా అవగాహన కలిగించాలని ఆయన కోరారు. వాలంటీర్ ఉంటేనే ఇంటింటికి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, ప్రతినెలా ఒకటో తేదీనే తెల్లవారకుండానే తలుపు తట్టి మరీ పెన్షన్లు అందజేస్తారని కృష్ణ ప్రసాద్ వివరించారు. వాలంటీరు, సచివాలయం వ్యవస్థల ద్వారా ప్రజల చెంతకే ప్రభుత్వం వెళ్ళింది అన్నారు. సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ వైకాపా ప్రభుత్వానికి అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. మంచి గురించి ఇంటింటికి వెళ్లి చెప్పవలసిన అవసరం ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఖండవల్లి మణిరాజు, ఉప సర్పంచ్ చెరుకు సూర్యనారాయణ, ఎంపీటీసీ కట్టుబోయిన వెంకటలక్ష్మి, మాజీ ఎంపీటీసీ గుమ్మల్ల రత్నరాజు, గున్నూరి గంగరాజు, మీసాల మోషేన్, పోకినాటి గంగరాజు, రావి దుర్గారావు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎస్. రామకృష్ణ, బి.భుజంగరావు, వీఆర్వో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బలపడుతున్న బీజేపీ



**పోలవరం నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 1(శ్రీచక్ర) :**

ల్లకుక్కునూరు మండలంలో బిజెపి క్రమంగా బలపడుతుందని మండల అధ్యక్షుడు తూము.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయిన మాట్లాడారు.రెండు రోజుల క్రితం ఓ నాయకుడితో పాటు మరో ముప్పై మంది బిజెపిని వీడి కాంగ్రెస్ లో చేరినట్టు పలు పత్రికల్లో వచ్చిన కథనాలపై ఆయిన స్పందించారు.కేవలం ఒకరు మాత్రమే బిజెపిని వీడారని ఆయిన స్పష్టం చేశారు. ఎన్నికల నేపథ్యంలో పార్టీ గెలుపు కోసం స్థానిక కేడర్ అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటనర్సయ్య,రామాచారి, కృష్ణార్జునరావు, శేషగిరి యాదవ్, లక్ష్మణాచార్యులు పాల్గొన్నారు.

## మళ్లీ జగనే సీఎంగా ప్రమాణం

**గుడివాడ, మార్చి1(శ్రీచక్ర):**

సూర్యుడు పడమర ఉదయించిన సరే సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే ప్రమాణస్వీకారం చేస్తారని మాజీ మంత్రి కొడాలి నాని అన్నారు. శుక్రవారం ఎన్నికల ఫలితాలపై మాజీ మంత్రి కొడాలి నాని జోస్యం చెప్పారు. 'మే నెలాఖరున సీఎంగా జగన్ ప్రమాణస్వీకారం చేయకుండా ఆపగలిగేవారు రాష్ట్రంలో లేరు. చంద్రబాబు.. పవన్.. సోనియా ఎంతమంది కలిసి వచ్చినా సరే. సీఎం జగన్‌ను అధికారం నుండి దింపగలిగే శక్తి సామర్థ్యాలు ఎవరికి లేవు. నవ్వుతూ జైలుకెళ్ళిన సీఎం జగన్. 16 నెలల తర్వాత కూడా అదే చిరునవ్వుతో బయటకు వచ్చాడని గుర్తు చేశారు. సీఎం జగన్ ముఖంలో నవ్వు తప్ప మరొకటి కనిపించదు. మాడు ముఖం, చించుకోవడం, ఫ్రస్టేషన్, గంతులు వేయడం ఇది ప్రతిపక్షాల తీరు. ఇలాంటి సైకోలందరూ కలిసి సీఎం జగన్‌ను వేధిస్తున్నారు.

## బాబు షూరిటీ - భవిష్యత్‌కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచారం



**గూడూరు రూరల్, మార్చి 1 (శ్రీచక్ర) :**

గూడూరు పట్టణం 15వార్డు తూర్పు వీధి ప్రాంతం నందు స్థానిక నాయకులు దువ్వూరు రవీంద్ర రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తు కి గ్యారెంటీ కరపత్రాలను అందిస్తున్న మాజీ శాసన సభ్యులు & నియోజకవర్గ అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ సతీమణి శ్రీమతి సంధ్యా రాణి ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో ఈ వార్డు నందు ఇద్దరికీ చంద్రన్న భీమా కింద 2.30 లక్షలు అందించాము.25 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు వేయించాము 88 మందికి గాంధీనగర్ నందు టిడ్కో ఇళ్లను మంజూరు చేసాము.ఈ ప్రభుత్వం హయాంలో ఒక్క అభివృద్ధి కూడా ఇక్కడ జరగలేదు రాబోయే ఎలెక్షన్ తెలుగుదేశం పార్టీ ని అధిక మెజారిటీతో గెలిపించుకుని చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకోవాలని అన్నారు స్థానికంగా ఉన్న నాయకులు వాసిలి ప్రవీణ్,తూపిలి సురేంద్ర,కుమ్మురు సుమన్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,అరికట్ల మస్తాన్ నాయుడు,నిమ్మకాయల నరసింహులు,శంకర్ రెడ్డి,జహంగీర్,ముత్తుజా,జిలాని బాషా,అలిహేస్సేన్,మహిళలు గుండాల లీలావతి , మట్టం శ్రావని,గుండాల భారతి, యువత టి ఎన్ ఎస్ ఎఫ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీ తిరుపతి పార్లమెంట్ కమిటీ సభ్యులు చిల్లకూరు.దశరధ రామిరెడ్డి, సర్పంచ్‌లు రాజీనామా చేసి త్వరలో టీడీపీలో చేరిక



**కోట, మార్చి 1 (శ్రీచక్ర) :**

కోట మండలం వైసీపీ కి చెందిన పలువురు ముఖ్య నాయకులు చిల్లకూరు దశరద రామిరెడ్డి,సర్పంచ్ వారి పదవులకు శుక్రవారం రాజీనామా చేశారు.ఈ సందర్భంగా దొరువు కట్ట గ్రామంలోని చిల్లకూరు దశరథరామిరెడ్డి నివాస గృహంలో మాజీ శాసన సభ్యులు,నియోజకవర్గ అభ్యర్థి పాశం.సునీల్ కుమార్ మాట్లాడుతూ త్వరలో వీరంతా టిడిపి పార్టీలో చేరుతారని అన్నారు.అనంతరం ముఖ్య నాయకులు చిల్లకూరు దశరద రామిరెడ్డి వైసీపీ తిరుపతి పార్లమెంట్ కమిటీ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామ చేశారు.అదేవిధంగా వంజివాక ఎంపీటీసీ ఎంబెటి శశి,పుచ్చలపల్లి సర్పంచ్ దువ్వూరు.గోవర్ధన్ రెడ్డి వంజివాక సర్పంచ్ పాముల. ఆదెమ్మ,తదితరులు వారి పదవులకు రాజీనామ చేశారు.రేపు వీరంతా మా నాయకులు చంద్రబాబు నాయుడు సమక్షంలో, పెద్దలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ లో చేరుతారని అన్నారు.వీరి చేరికతో కోట మండలం నందు పార్టీ బాగా బలోపేతం అయిందని అన్నారు.వీరంతా త్వరలో పార్టీలో చేరుతున్న సందర్భంగా మండలంలోని మా నాయకులు అందరం కలసి వారికి స్వాగతం పలికామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి,రాష్ట్ర రైతు కార్యదర్శి పలగాటి భాస్కర్ రెడ్డి నాయకులు పాదర్తి కోటేశ్వర రెడ్డి,తూపిలి రాధా రెడ్డి, షేక్.జలీల్ అహ్మద్, కోకర్ల.మధుయాదవ్,తీగల సురేష్,దారా.సురేష్,చాపల శ్రీనివాసులు,తిరుమూరు మురళి,అనూక్ మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆసుపత్రిలో ఉన్నా ఆగని పెన్షన్ పంపిణీ



**దెందులూరు, మార్చి 1(శ్రీచక్ర) :**

సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందుతున్నాయి అనడానికి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెన్షనర్ కు పెన్షన్ పంపిణీ నిదర్శనం. కొవ్వలి గ్రామానికి చెందిన కటారి వెంకటేశ్వరరావు ఏలూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందడంతో వాలంటీర్ గొల్ల రమేష్ బాధితుడు దగ్గరికి వెళ్లి పెన్షన్ అందజేశాడు. నవరత్నాలు పేదల పాలిట వరాలు అనే ప్రతి నెల ఒకటవ తారీఖున పెన్షన్ తీసుకునే వృద్ధులు ఎక్కడ ఉంటే అక్కడకు వెళ్లి వాలంటీర్లు అందజేయడం హర్షణీయమని ప్రజలు సియం జగన్‌కు, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లిగూడెం టిడిపి జనసేన సభతో వైకాపా గుండెల్లో రైళ్ళు

- మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**దెందులూరు, మార్చి 1(శ్రీచక్ర) :**

తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లిందనీ, లక్షలాదిగా తరలి వచ్చిన టిడిపి జనసేన కార్యకర్తల ఉత్సాహం చూసి వైసిపి అగ్ర నాయకుడు నుంచి కార్యకర్తలు సైతం నిరాశలో కుంగి పోయారని రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామంలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమని, టీడీపీ జనసేన చేతులు కలిపింది మా వ్యక్తిగత ప్రయోజనాల కోసం, అధికారం కోసం కాదనీ, ఐదు కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం చేతులు కలిపారని చింతమనేని తెలిపారు. వైనాట్ పులివెందుల అని ప్రజలు అంటున్నారని, పులివెందులలో జగన్ రెడ్డికి ఓటమి తప్పదనీ, ప్రజల ప్రయోజనాల కోసం చంద్రబాబు సూపర్ సిక్స్ ప్రవేశపెట్టారని,టీడీపీ జనసేన విన్నింగ్ టీమ్ అయితే వైకాపా లూసింగ్ టీమ్ అని చింతమనేని ప్రభాకర్ తెలిపారు.


## జగనన్న విద్యాదీవెన వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్న బల్లికళ్యాణ్

**గూడూరు రూరల్, మార్చి 1 (శ్రీచక్ర) :**



తిరుపతి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు కృష్ణా జిల్లా పామర్రులో జరిగిన జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి 9,44,666 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ.708.68 కోట్లను తల్లుల,విద్యార్థుల జాయింట్ ఖాతాలలో నేరుగా జమ చేసిన గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సభ్యులు శ్రీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీ షా, తిరుపతి జిల్లా వివిధ శాఖ ఉన్నతాధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గూడపాకల రామమ్మ జ్ఞాపకార్థం యాచకులకు అన్నదాన కార్యక్రమం




**కోట, మార్చి 1 (శ్రీచక్ర) :**

కోట శ్యామసుందరపురం గ్రామానికి చెందిన గూడపాకల రామమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు గూడపాకల సుబ్బారావు దాతృత్వంతో శుక్రవారం శ్యామసుందరపురం ఎదురుగా మెయిన్ రోడ్డు మీద ఏర్పాటు చేసి ఉన్న చలివేంద్రం వద్ద యాచకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ కోటమ్మ తల్లి ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డిని గూడపాకల సుబ్బారావు పూలమాలలు శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు.అనంతరం జగన్మోహన్ రెడ్డి ఆయన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమంను రిబ్బన్ కట్ చేసి 100 మంది యాచకులకు అన్న వితరణ కార్యక్రమం జరిపారు. అదేవిదంగా ప్రతి సోమవారం మధ్యాహ్నం యాచకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని సుబ్బారావు తెలిపారు.ఈ సందర్భంగా నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గూడపాకల సుబ్బారావు ప్రతి సంవత్సరం వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని పాదచారులకు,వాహనదారులకు దాహత్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు,అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించి మంచి మనసున్న వ్యక్తిగా గుర్తింపు పొందారని అన్నారు.వారి తల్లి రామమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రాలు,పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాలు,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి ఎంతోమంది పేదలను ఆదుకుంటున్న గూడపాకల సుబ్బారావును అభినందించారు.పై లోకాన ఉన్న తమ తల్లి రామమ్మ ఆత్మ శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో జి.ఎస్.ఆర్. యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# మీ ఇంటి బిడ్డగా ఉంటానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి



**కోట, మార్చి 1 (శ్రీచక్ర) :**

ప్రజలందరికీ మీ ఇంటి బిడ్డగా ప్రతి కుటుంబానికి హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్సీ,గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి మేరీగా మురళి అన్నారు. ఈ సందర్భంగా కోట మండలంలోని ఎంపీడీవో ఆవరణంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా పథకం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ క్రాంతి పథకం చెందిన వైఎస్ఆర్ ఆసరా కు 7,700 మంది సభ్యులు లబ్ధి పొందారని తెలియజేశారు. అదేవిధంగా చంద్రబాబుకు, వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర పరిపాలన విధానంలో చాలా వ్యత్యాసం ఉందని గుర్తు చేశారు.ఈ వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమానికి ప్రతి గ్రామము నుండి అనేకమంది రావడం సంతోషదాయకమన్నారు. అనంతరం వైసిపి సీనియర్ నాయకులు పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అక్కా చెల్లెమ్మల కోసం ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరెన్నో విధాలుగా లబ్ధి పొందే విధంగా చేస్తున్నారన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేశారు.అదేవిధంగా వాలంటీర్ల వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ, వైయస్సార్ రైతు భరోసా, వైయస్సార్ క్లినిక్ సెంటర్, లను ప్రవేశపెట్టారని తెలిపారు.అంతేకాకుండా కువైట్ సమయంలో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా వాలంటీర్లు ఉపయోగపడ్డారన్నారు.నా విషయంలో నా కుటుంబానికి అడగకుండానే ఓ పదవిని ఇవ్వడం వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్చిపోలేనని అన్నారు. రాష్ట్రంలో 175 సీట్లకు 175 వైసీపీ కి వస్తాయని ధైర్యంగా చెప్పడంలో ఆశ్చర్యం లేదన్నారు. అనంతరం వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు చెప్పే కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మొద్దని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శక్తికి మించిన ఎన్నో విధాలుగా ప్రజలకు లబ్ధి చేగోరేలా చేస్తున్నారన్నారు.ప్రజల కోసం మరెన్నో ఆసుపత్రులను కనీవినీ ఎరిగిన రీతిలో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. వైయస్సార్ కాంతి పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ రత్నయ్య ఆధ్వర్యంలో హాజరైన నాయకులకు శాలువా కప్పి సత్కరించారు.అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు యరటపల్లి మధుసూదన్ రెడ్డి,దేవా రెడ్డి నాగూర్ రెడ్డి చెందోడు వైసీపీ యువ నాయకులు చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి,మాజీ జడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్,కోట ఎంపీటీసీ బిట్ టు సభ్యులు షేక్ మోబీన్ భాష, చిట్టేడు మాజీ సొసైటీ చైర్మన్ ఉలవకాయల ప్రసాద్,ఎంపీపీ దాసరి అంజమ్మ,ఎంపీడీవో శంకరయ్య,వైయస్సార్ క్రాంతి పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ రత్నయ్య,ఏరియా కోఆర్డినేటర్ చంద్రబాబు, సీసీలు,భారీ సంఖ్యలో పొదుపు సభ్యులు పాల్గొన్నారు.

# మారీచులతో యుద్ధం చేస్తున్నా

- **పేదలకు అంతర్జాతీయస్థాయి విద్యకోసం తపన**
- **ఇంగ్లీష్ మీడియంతో పెద్ద చదువులు చదవాలని కోరిక**
- **జగన్ ఒక్కడు లేకుంటే పేదల చదువులే ఆగిపోతాయి**
- **కృష్ణాజిల్లా పామర్రులో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన**
- **జగనన్న విద్యా దీవెన నిధుల విడుదల**

**విజయవాడ, మార్చి1(శ్రీచక్ర) :**

ఏపీ అభివృద్ధి కోసం పనిచేస్తుంటే కొందరు వెనక్కి లాగాలని చూస్తున్నారని సీఎం జగన్ ఆరోపించారు. అలాంటి మారీచులతో తానూ యుద్ధం చేస్తున్నానని తెలిపారు. జగన్ అనే వ్యక్తి ఒక్కడు తప్పుకుంటే.. పేదలకు ఇచ్చే పథకాలన్నీ నీరుగారిపోతాయని హెచ్చరించారు. చంద్రబాబు, పవన్ చెప్పే అబద్ధాలను ప్రజలు నమ్మవద్దన్నారు. ప్రతి ఇంటికి కేజీ బంగారం, బెంజి కార్లు ఇస్తామని కూడా ప్రచారం చేస్తారన్నారు. ఇలాంటి కళ్లబొల్లి మాటలు నమ్మవద్దని, పేదలకోసం పనిచేసిన తనను గుర్తుపెట్టు కోవాలని సీఎం జగన్ కోరారు. జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం కృష్ణా జిల్లా పామర్రులో పర్యటించారు. జగనన్న విద్యా దీవెన కార్యక్రమంలో సీఎం పాల్గొని నిధులు విడుదలచేశారు. రాష్ట్రంలో ఉన్నత విద్య అభ్యసిస్తున్న 9.44 లక్షల మంది విద్యార్థులకు సంబంధించి జగనన్న విద్యా దీవెన కింద 708.68 కోట్ల రూపాయల నిధులను జగన్ విడుదల చేశారు. సీఎం జగన్ పామర్రులో బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ అకౌంట్ లో పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్ జమ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీఎం జగన్ మాట్లాడారు. జగనన్న విద్యా దీవెన' పథకం కింద అక్టోబరు-డిసెంబరు 2023 త్రైమాసికానికి సంబంధించి నిధులను బటన్ నొక్కి విడుదల చేశారు. మీ చిక్కటి చిరునవ్వుల మధ్య, ఈ చెరగని ప్రేమానురాగాల మధ్య, దేవుడి దయతో, ప్రజలందరి చల్లని దీవెనలతో ఈరోజు మరో మంచి కార్యక్రమం పామర్రు నుంచి చేస్తున్నానని అన్నారు. ఈరోజు మనం చేసే ఈ మంచి కార్యక్రమం, తరతరాల పేదరికం సంకెళ్లను తెంపేసి, చదువులనే సంపదతో పెద్ద చదువుల పునాదుల మీద ఆకాశమే హద్దుగా పేదింటి పిల్లలు ఎదిగేందుకు ఉపయోగపడే ఒక గొప్ప కార్యక్రమం అన్నారు. పెద్ద చదువులు చదువుకుంటున్న పేదింటి పిల్లల వారి పూర్తి ఫీజులు, పూర్తి డబ్బు మొత్తాన్ని వంద శాతం ఫీజును ఆ పిల్లల తల్లులకే ఇచ్చి, తల్లులే ఆ ఫీజులు కాలేజీలకు కట్టే ఈ జగనన్న విద్యా దీవెన కార్యక్రమాన్ని గత 57 నెలలుగా క్రమం తప్పకుండా ప్రతి త్రైమాసికం అయిపోయిన వెంటనే ఆ తల్లులకు జమ చేస్తూ జగనన్న విద్యా దీవెన కొనసాగిస్తూ వచ్చామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద చదువులు చదువుతున్న పిల్లలు 9.45 లక్షల మంది పిల్లలకు.. మొత్తం పిల్లల సంఖ్యలో ఏకంగా 93 శాతం మందికి జగనన్న విద్యా దీవెన ద్వారా మంచి చేస్తూ పిల్లల పూర్తి ఫీజును మీ జగనన్న ప్రభుత్వమే కడుతోందని అన్నారు. ఆలోచన చేయమని అడుగుతున్నా. గతానికి ఇప్పటికి మధ్య చిన్న తేడా చెబుతా. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంకా ఎక్కువ మంది పిల్లలను చదివించాలి, వారు బాగుపడాలి, ఏ పేదవాడూ అప్పులపాలయ్యే పరిస్థితి రాకూడదని, అర్హత ప్రమాణాలను పెంచాం. ఇన్ కమ్ లిమిట్స్ పెంచాం. గతంలో లక్ష రూపాయలకు పరిమితమైన ఇన్ కమ్ లిమిట్ ను, ఎస్సీలకు 2 లక్షల దాకా పరిమితమై ఉండేది. మనం వచ్చిన తర్వాత ఏకంగా 2.5 లక్షలకు పెంచి ఈరోజు 93 శాతం మందికి జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన ద్వారా మంచి చేయగలిగాం అని వివరించారు. గతంలో మాదిరిగా ఇంతే కడతాం, ఎక్కువ కట్టాల్సి వస్తే మీ ఆస్తులు అమ్ముకోండి, మీ చావు మీరు చావడం అనే విధానానికి పూర్తిగా స్వస్తి చెప్పాం. పిల్లల చదువుల కోసం ఏ తల్లిదండ్రులూ ఇబ్బంది పడే పరిస్థితి రాకూండా పూర్తి ఫీజును కట్టే కార్యక్రమాన్ని భుజస్కంధాలపై వేసుకున్నాం అని వివరించారు. విద్యాదీవెనే కాకుండా పిల్లలు ఇబ్బంది పడకూడదని, జగనన్న వసతి దీవెన కార్యక్రమాన్ని తీసుకొచ్చి ప్రతి పాపకూ, బాబుకూ తల్లిదండ్రులకు మంచి చేసే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. 57 నెలలుగా జరిపిస్తున్నాం. అక్టోబర్, నవంబర్, డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించి పిల్లలకు ఖర్చు అయ్యే పూర్తి ఫీజు రీయింబ్స్ మెంట్ ను 9.45 లక్షల మందికి మేలు చేస్తూ నేరుగా బటన్ నొక్కి పిల్లల, తల్లుల జాయింట్ అకౌంటుకు ఏకంగా 708 కోట్లు నేరుగా పంపించడం జరుగుతుందన్నారు. జూలై నుంచి జూన్ దాకా ఉండే విద్యాసంవ త్సరం మొదట్లో, చివర్లోనూ ప్రతి ఏప్రిల్ లో ఒక వాయిదా మనం ఇస్తూ వస్తున్న జగనన్న వసతి దీవెన ద్వారా చెల్లించిన మొత్తం మరో రూ.4275 కోట్లు. ఈ ఏప్రిల్ లో వసతి దీవెన కింద విడుదల చేయనున్న మరో 1100 కోట్లు కలుపుకొంటే.. విద్యాదీవెన, వసతి దీవెన పథకాలకు పెట్టిన డబ్బు ఏకంగా రూ.18 వేల కోట్లు. లా కేవలం పెద్ద చదువులు చదువుతున్న పిల్లలు బాగుపడాలి, కుటుంబాలు బాగుపడాలి, పిల్లలకు మంచి జరగాలని ప్రతి అడుగూ వేస్తూ వచ్చాం. మనందరి ప్రభుత్వం ప్రతి స్థాయిలోనూ విద్యారంగంలో మార్పులు తీసుకొచ్చాం. ప్రాథమిక స్థాయి నుంచి పెద్ద చదువుల వరకు వివిధ పథకాల మీద 57 నెలల కాలంలోనే మనందరి ప్రభుత్వం చేసిన ఖర్చు కేవలం పథకాల మీదనే 73 వేల కోట్లు చేశామని వివరించారు. పేద కుటుంబాల్లో ప్రతి పాపా, ప్రతి బాబూ గొప్ప చదువులతో గొప్ప డిగ్రీలతో ఇంజనీర్లు గానూ, కలెక్టర్లుగానూ, డాక్టర్లుగానూ, పెద్ద పెద్ద కంపెనీల్లో సీఈవోలుగానూ వారంతా పెద్ద పెద్ద ఉద్యోగాలు చేయాలని ఆ కుటుంబాల తలరాతలన్నీ మారాలని, భవిష్యత్ బాగుండాలని అడుగులు వేస్తూ వచ్చాం. ఇక్కడున్న ప్రతి తల్లిదండ్రులనూ, పిల్లలనూ ఈ కార్యక్రమం టీవీ ద్వారా చూస్తున్న ప్రతి తల్లిదండ్రినీ గమనించమని కోరుతున్నానని అన్నారు. గత 30 సంవత్సరాలు తీసుకుంటే, అప్పటికి, ఇప్పటికి తీసుకుంటే వస్తువులు, సేవలు, టెక్నాలజీ అయినా ఎంతగా మారిపోయాయో, మారుతూ వస్తున్నాయో ఇవన్నీ కూడా మనమంతా చూస్తున్నాం. కేవలం అక్షరాలు నేర్చుకోవడం మాత్రమే అనుకొనే చదువులు కాదు.. ఏదో ఒక డిగ్రీ తీసుకుంటే పర్వాలేదని అనుకొనే చదువులు కాదు.. ఈరోజు కావాల్సిన చదువులు క్వాలిటీ చదువులు. ఇవాళ తరం రేపు భవిష్యత్ లో పోటీ ప్రపంచంలో నిలబడి గెలవగలిగే క్వాలిటీ చదువులు మన పిల్లలకు అవసరం. ఇంగ్లీషు మీడియం తెచ్చినందుకు మెచ్చుకోవాల్సింది పోయి.. ఒక చంద్రబాబుతో యుద్ధం చేయాల్సి వస్తోంది.. వీళ్లందరితో పాటు ఒక దత్తపుత్రుడితో కూడా యుద్ధం చేయాల్సి వస్తోంది. గవర్నమెంట్ బడులు మారాలని ఆరాటపడటం తప్పు. ఇంగ్లీషు మీడియం తేవాలని తపన పడటం తప్పు. ఇంత మందితో యుద్ధం చేయాల్సి వస్తోందన్నారు. వాళ్ల పిల్లలేమో ఇంగ్లీషుమీడియం చదవాలి, కానీ మన పిల్లలు ఇంగ్లీషు మీడియంలో చదవాడానికి మీ జగన్ అడుగులు వేస్తే మాత్రం తెలుగు భాష అంతరించి పోతుందని ఏకంగా యాగీ చేస్తూ మనమీద యుద్ధాన్ని ప్రకటిస్తున్నారు. పెత్తందార్లకు, పేదలకు మధ్య యుద్ధం, డబ్బులున్న వారికి ఒక చదువులు, డబ్బుల్లేని వారికి మరో చదువులుగా జరుగుతున్న యుద్ధం.

మీ కష్టాలు మీ భావాలు తెలిసిన మీ అన్నగా మీ తరఫున ఒక విప్లవంగా, తిరుగుబాటుగా విద్యారంగంలో అనేక సంస్కరణలు, మార్పులు తీసుకొచ్చాం అని జగన్ వివరించారు. మొట్ట మొదటిసారిగా నాడునేడుతో స్కూళ్లన్నీ రూపురేఖలు మారుస్తూ, 6వ తరగతి నుంచి ప్రతి క్లాస్ రూములో ఐఎఫ్ పీ ప్యానెల్స్ తీసుకొస్తూ అడుగులు పడింది కూడా ఈ 57 నెలల కాలంలోనే అన్నారు. చదువుతున్న పిల్లల డిగ్రీలకు ప్రయోజనం ఉండేలా మొదటిసారి ఒక ముఖ్యమంత్రిగా పిల్లలు ఏం చదువుతున్నారు, కరిక్యులమ్ లో మార్పులు తీసుకురావాలి, భావి పౌరులుగా నిలబెట్టడానికి చదువుల్లో ఏమేం మార్పులు తీసుకురావాలన్న ఆలోచన చేసిన ముఖ్యమంత్రి కేవలం మీ అన్న మాత్రమేనని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో అనర్గళంగా ఇంగ్లీషు మాట్లాడుతూ ఐబీ సర్టిఫికెట్లు చేతిలో పుచ్చుకొని హార్వర్డ్, ఎంఐటీ, ఎల్ ఎస్ సీ, ఎల్ బీఎస్ వంటి వర్సిటీల్లో అందుబాటులో ఉన్న కోర్సులు ఆన్ లైన్ లో సర్టిఫికెట్లను సొంతం చేసుకొని ఇంత క్వాల్గి÷డ్ పర్సనల్ గా

బయటకు వచ్చి మరో 10-15 సంవత్సరాల్లో ఉద్యోగాలకు అప్లికేషన్ పెడితే మన పిల్లలకు ఉద్యోగాలు అంతర్జాతీయంగా పెద్ద పెద్ద మల్టీ నేషనల్ కంపెనీల్లో అందరికన్నా ముందుగా ఉంటారు. బతుకులు, తలరాతలు, భవిష్యత్తు మారుతుందన్నారు. ఈ రాష్ట్రంలో చంద్రబాబు చేసిన పరిపాలన వల్ల మంచి జరిగింది ఇదీ అన్నది ఒక్కటంటే ఒక్కటీ లేదు. గ్రామంలో, సామాజిక వర్గాలకు, అవ్వాతాతలకు, రైతన్నలకు, అక్కచెల్లెమ్మలు, చదువుకుంటున్న పిల్లలు, జాబుల కోసం వెతుక్కుంటున్న పిల్లలకు ఇది చేశానని చెప్పే పరిస్థితి లేదు. మారీచులతో యుద్ధం చేస్తున్నాం. మంచి చేయడానికి మీ బిడ్డ, మీ అన్న నాలుగు అడుగులు ముందుకేస్తే 8 అడుగులు వెనక్కు లాగాలన్న శక్తులతో యుద్ధం చేస్తున్నాం. వాళ్లు చేస్తున్న యుద్ధం కేవలం జగన్ తో కాదు. జగన్ అనే ఒక్కడు పక్కకు తప్పుకుంటే జరిగే నష్టం ఏమిటన్నది ప్రతి ఇంట్లో ప్రతి తల్లి, ప్రతి తండ్రి, ప్రతి పాప, పిల్లాడు ఆలోచన చేయాలని అన్నారు. జగన్ అనే ఒక్కడు పక్కకు పోతే పిల్లల చదువులు ఉండవు, గవర్నమెంట్ బడుల్లో ఇంగ్లీషు మీడియం ఉండదు, 100 శాతం ఫీజు రీయింబర్స్ మెంట్ కథ దేవుడెరుగు. విద్యారంగం గాలికిపోతుంది. ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్య సురక్ష, పేదవాడికి ఇంటికే మందులిస్తున్నది, వ్యవసాయం గాలికి ఎగిరిపోతుంది, రైతన్న పూర్తిగా చతికిలబడి పోతాడు, అక్కచె÷-లలెమ్మల బతుకులు చిన్నాభిన్నం అవుతాయని హెచ్చరించారు.

## ప్రత్యేకహోదాపై జెడి పోరుబాట

- **చలో సెక్రటేరియట్‌ను అడ్డుకున్న పోలీసులు**

**అమరావతి, మార్చి1(శ్రీచక్ర):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం జై భారత్ నేషనల్ పార్టీ పోరుబాట పట్టింది. ఏపీకి ప్రత్యేక హోదా కోసం అఖిలపక్షం వేయాలని, ఢిల్లీ తీసుకెళ్లాలని సీఎం జగన్‌ను డిమాండ్ చేసింది. సీఎం జగన్ ఇంటిని ముట్టడించేందుకు జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ, ప్రత్యేక హోదా సాధన సమితి నేత చలసాని శ్రీనివాస్ ప్రయత్నించారు. జేడీ లక్ష్మీనారాయణ, చలసాని శ్రీనివాస్‌ను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో జేడీ అనుచరులు, పోలీసుల మధ్య వాగ్వివాదం జరిగింది. ఆ తర్వాత జేడీ లక్ష్మీనారాయణ, చలసాని శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి మంగళగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గతంలో సీబీఐ జాయింట్ డైరెక్టర్‌గా ఉన్న సమయంలో జగన్‌కు జేడీ లక్ష్మీనారాయణ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు జేడీ లక్ష్మీనారాయణను ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు అవుతుందని, ఇప్పటివరకు హోదా సాధించలేదని జేడీ లక్ష్మీనారాయణ మండిపడ్డారు. రాష్ట్రానికి హోదా సాధించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలం అయ్యిందని విరుచుకుపడ్డారు. హోదా కోసం అఖిలపక్షం వేయాలని ఆంధప్రదేశ్ ప్రభుత్వాన్ని జేడీ లక్ష్మీనారాయణ కోరారు. టీడీపీ, జనసేన, కమ్యునిస్టులు అందరం కలిసి ఢిల్లీ వెళదామని, ఏపీకి హోదా కావాలని తాను ప్రధాని మోదీని అడుగుతానని జేడీ లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు.

## రాజకీయ భిక్ష పెట్టిన పాలమూరుకే వెన్నుపోటు

- **కృష్ణాజలాలు సీమకు తరలించినా పట్టని కెసిఆర్**
- **కాంగ్రెస్ నేత వంశీచంద్ రెడ్డి ఘాటు విమర్శలు**

**మహబూబ్‌నగర్, మార్చి1(శ్రీచక్ర):**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టిన పాలమూరు జిల్లాను తీవ్ర అన్యాయం చేశారని, కృష్ణాజలాలను ఆంధ్ర పాలకులు దోచుకుపోతుంటే దద్దమ్మలా కేసీఆర్ చూస్తుండిపోయారని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు వంశీచంద్ రెడ్డి విమర్శించారు. అధికారంలో ఉండగా ఒకనీతి, ఇప్పుడో నీతి అనుసరిస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మహబూబ్‌నగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కృష్ణ బేసిన్ నీటిని పెన్నా బేసిన్‌కు ఆంధ్ర నాయకులు తీసుకుపోతున్నా కేసీఆర్ అడ్డుపడలేదని ఆరోపించారు. మూడేళ్ళలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పారని, తొమ్మిదేళ్లయినా పనులు పూర్తి కాలేదన్నారు. ప్రాజెక్టు పొడవునా నాసిరకం పనులు జరుగుతున్నాయని, కేసీఆర్ దక్షిణ తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపించారని విమర్శించారు. కృష్ణా నదిలో తెలంగాణకు రావలసిన వాటాపై పోరాటం చేయలేదన్నారు. నాడు కేసీఆర్ స్థానంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే 299 టీఎంసీలకు బదులుగా 577 టీఎంసీల వాటా వచ్చేదన్నారు. కేసీఆర్ డిజైన్ చేసిన కాలేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంగిపోయిందన్నారు. ఉత్తర తెలంగాణలో లక్షల కోట్ల అవినీతి చేసి మేడిగడ్డను బొందల గడ్డగా మార్చారని, దక్షిణ తెలంగాణను మోసం చేశారని వంశీచంద్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల ఆరున పాలమూరుకు రానున్నారు.. జిల్లా కేంద్రంలో బహిరంగసభ నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. అధికారికంగా ప్రకటన ఇంకా రాకపోయినా పార్టీశ్రేణులు మాత్రం దాదాపుగా ఖరారు అయినట్లుగానే చెబుతున్నారు. ఇందుకోసం ఇప్పటికే కాంగ్రెస్ నాయకులు స్థల పరిశీలన చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నిక ఉన్నందున ముఖ్యమంత్రి భారీ సభ నిర్వహించాలని నిర్ణయించిన ట్లు తెలిసింది. అదేరోజు ప్రముఖ పారిశ్రామిక వేత్త మన్నె జీవన్‌రెడ్డి, ఆయన అనుచరులు పెద్దఎత్తున సీఎం సమక్షంలో పార్టీలో చేరనున్నట్లు సమాచారం. మరోవైపు సీఎం పర్యటన నేపథ్యంలో పోలీస్‌శాఖ అప్రమత్తమైంది. సభ నిర్వహించే స్థలం ఫైనల్ అయితే బందోబస్తు పరంగా చర్యలు తీసుకోకున్నారు.

# వైమానిక దళ ఆపరేషన్ ఆధారంగా ఆపరేషన్ వాలెంటైన్



తెలుగులో ఎయిర్ ఫోర్స్ యుద్ధం నేపథ్యంలో సినిమాలు ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు వరుణ్ తేజ్ ఈ యుద్ధ నేపథ్యంలో 'ఆపరేషన్ వాలెంటైన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చాడు. శక్తి ప్రతాప్ సింగ్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమాతో వరుణ్ తేజ్ హిందీలో అరంగేట్రం చేస్తున్నాడు. మానుషి చిల్లర్ ఇందులో కథానాయక. ఈ సినిమాలో హిందీ తెలుగు నటులు మిశ్రమంగా కనిపిస్తారు. అర్జున్ రుద్ర దేవ్ అలియాస్ రుద్ర భారత వైమానిక దళంలో స్క్వాడ్రన్ లీడర్, యుద్ధ పైలట్ కూడా. ధైర్య సాహసాలకు పెట్టింది పేరు, దానివలన అప్పుడప్పుడు పై అధికారులతో చివాట్లు కూడా తింటూ ఉంటాడు. అతని ప్రియురాలు అహన (మానుషి చిల్లర్) రాడార్ ఆపరేటర్ గా వైమానిక దళంలోనే పనిచేస్తూ ఉంటుంది. అర్జున్ ప్రాజెక్ట్ వజ్ర సరిగా పని చేస్తోందో లేదో అని టెస్ట్ చేసే సమయంలో అతని మిత్రుడు (నవదీప్) ని కోల్పోతాడు. ఆ తరువాత పాకిస్తాన్ కి చెందిన టెర్రరిస్టులు భారత సైనికులను తీసుకు వెళుతున్న ట్రక్కులపై దాడి చేస్తారు, ఇందులో 40 మంది భారత సైనికులు ప్రాణాలు కోల్పోతారు. దీనికి ప్రతిగా భారత వైమానిక దళం ఒక ఆపరేషన్ ప్లాన్ చేస్తుంది. ఏంటి ఆ ఆపరేషన్, అది ఎలా అమలు చేస్తారు, వజ్ర ప్రాజెక్ట్ నేపథ్యం ఏంటివన్నీ 'ఆపరేషన్ వాలెంటైన్' సినిమాగా మలిచారు. ఈ కథ నిజ సంఘటనల ఆధారంగా తీసిన కథ. పాకిస్తాన్ టెర్రరిస్టులు జమ్మూ కాశ్మీర్ లోని పుల్వామా దాడిలో 40 మంది భారత సైనికులను పొట్టను పెట్టుకున్న ఉదంతం అందరికీ తెలిసినదే. దానికి ప్రతిగా భారత వైమానిక దళం పాకిస్థాన్లోని టెర్రరిస్ట్ క్యాంపులను విచ్ఛిన్నం చేసిన సంగతి కూడా తెలిసిందే. ఈ 'ఆపరేషన్ వాలెంటైన్' అనే సినిమా ఈ కథ ఆ సంఘటన ఆధారంగా తీసుకున్నదే. అయితే తెలుగులో ఇలాంటి యుద్ధ నేపథ్యం ఉన్న సినిమా రావటం ఇదే మొదటిసారి. ఇలాంటి సినిమాలు చేయాలంటే చాలా కంప్యూటర్ గ్రాఫిక్స్ అవసరం, ప్రేక్షకులకి నమ్మించే విధంగా కూడా ఉండాలి, అలాంటి సన్నివేశాలు కూడా చూపించగలగాలి. ఇవన్నీ కాకుండా దేశభక్తి అనే భావోద్వేగంతో పాటు మనుషుల మధ్య కూడా ఆ భావోద్వేగాలు కనిపించాలి. అప్పుడే ఈ తరహా సినిమాలు విజయం సాధిస్తాయి. ఇక ఈ ఆపరేషన్ వాలెంటైన్ సినిమాకు వస్తే దర్శకుడు శక్తి ప్రతాప్ సింగ్ తన పరిధి మేరకు చేసాడు అని చెప్పొచ్చు, అక్కడక్కడ చిన్న చిన్న లోటుపాట్లు వున్నా తెలుగు సినిమాలో ఇటువంటి కథా నేపథ్యం ఉన్న సినిమా తీయడం హర్షించదగ్గ విషయమే. ఇంతకుముందు హృతిక్ రోషన్, దీపికా పదుకొనే జంటగా నటించిన 'ఫైటర్' సినిమా కూడా ఇటువంటి కథా నేపథ్యం ఉన్న సినిమా అవడం ఆసక్తికరం. ఇప్పుడు ఈ 'ఆపరేషన్ వాలెంటైన్' సినిమా కూడా అదే నేపథ్యంలో వచ్చింది. ఇందులో దేశభక్తి కనిపిస్తుంది కానీ సినిమాలో భావోద్వేగాలు అంతగా కనిపించవు, కొన్ని దగ్గర్ల మరీ గ్రాఫిక్స్ అని అర్థం అయిపోతుంది. ఇది వ్యాపారాత్మకంగా నడుస్తుందా నడవదా అన్న విషయాన్ని పక్కన పెడితే వరుణ్ తేజ్ లాంటి నటుడు ఇలాంటి సినిమాతో ముందుకు రావడం హర్షణీయం.



# పుష్ప-2 గురించి రోజుకో సంచలన వార్త

## సమంత తరహాలో జాన్వీ ఎంట్రీ సాంగ్

పుష్ప-2 గురించి రోజుకోవార్త సంచలనం కలిగిస్తోంది. ఇప్పడీ సినిమా విడుదల కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో మరోవార్త సంచలనంగా మారింది. అతిలోక సుందరి తనయ జాన్వీ కపూర్ 'పుష్ప-2'లో మెరవనుందని అంటున్నారు. బన్నీతో ఆడిపాడి అలరించనుందా అంటే అవుననే అంటున్నాయి సినీ వర్గాలు. అధికారిక ప్రకటన రాలేదు కానీ ప్రస్తుతం టాలీవుడ్‌లో ఈ వార్త విపరీతంగా వైరల్ అవుతోంది. 'పుష్ప' సినిమాలో 'ఊ అంటావా మావా...' అంటూ పాట ఎంత ఊపు ఊపిందో తెలిసిందే. అందులో సమంత చేసిన అందాల సందడి అంతా ఇంతా కాదు. 'పుష్ప 2'లో కూడా ఆ తరహాలోనే ఓ ప్రత్యేక గీతం ఉంటుందని మొదటి నుంచి టాక్ నడుస్తోంది. ఇప్పటిదాకా పలువురి బాలీవుడ్ తారల పేర్లు వినిపించాయి. తాజాగా జాన్వీ కపూర్ పేరు బలంగా వినిపిస్తోంది. పుష్పరాజ్ పక్కన జాన్వీ కాలు కదపడానికి రెడీ అవుతోందని తెలుస్తోంది. మరి ఈ ప్రత్యేక గీతంలో ఆడి పాడడానికి సై అన్నారా? లేదా అన్న విషయంపై ఇంకా ఎలాంటి స్పష్టత లేదు. ఇప్పటికే జాన్వీ తెలుగులో రెండు ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉంది. ఎన్టీఆర్ 'దేవర' చిత్రంతోపాటు రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రంలో కూడా జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోన్న సంగతి తెలిసిందే! చరణ్ సినిమా వేసవిలో ప్రారంభం కానుంది. 'పుష్ప 2'లో ప్రత్యేక గీతానికి జాన్వీ 'ఊ' అంటే టాలీవుడ్ స్టార్స్ ఎన్టీఆర్, రామ్‌చరణ్, అల్లు అర్జున్‌లతో కలిసి నటించిన కథానాయిక అవుతుంది జాన్వీ.

# టోక్యోలో రష్మికకు అపూర్వ స్వాగతం




క్రంచీరోల్ అనిమీ అవార్డ్స్'లో భారత్ తరపున పాల్గొనేందుకు స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా జపాన్ రాజధాని టోక్యోకి వెళ్లింది . శనివారం టోక్యోలో ఈ అవార్డ్స్ వేడుక జరగనుంది. గ్లోబల్ ఈవెంట్‌గా జరుగుతున్న ఈ అవార్డ్స్ కార్యక్రమంలో భారతదేశం తరపున రష్మిక రిప్రెజెంట్ చేస్తోంది. ఈ గౌరవం దక్కిన ఏకైక నటిగా రష్మికా మందన్నా రికార్డ్ క్రియేట్ చేసింది. అయితే టోక్యో ఎయిర్ పోర్ట్‌లో ఆమెకు జపాన్ ఫ్యాన్స్ సర్‌ప్రైజింగ్ వెల్కమ్ చెప్పారు. రష్మిక ఫొటోస్‌తో డిజైన్ చేసిన ప్లకార్డులు చూపిస్తూ ఆమెను ఆహ్వానించారు. ఎయిర్ పోర్ట్‌లో అభిమానులు ఇచ్చిన వెల్కమ్‌తో రష్మిక ఆశ్చర్యపోయింది. సర్‌ప్రైజ్ అవుతూ వారికి హాయ్ చెప్పింది. 'పుష్ప, డియర్ కామ్రేడ్' వంటి సినిమాలతో నేషనల్ క్రష్‌గా మాత్రమే కాదు.. గ్లోబల్‌గా రష్మిక అభిమానులను సంపాదించుకుంది. జపాన్‌లోనూ ఆమెకు ఫ్యాన్స్ ఉన్నారు. వారు తనపై చూపిస్తున్న ప్రేమకు పొంగిపోతూ.. రష్మిక తన సంతోషాన్ని వ్యక్తం చేసింది. ప్రస్తుతం రష్మిక మందన్నా 'పుష్ప 2', 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాలతో పాటు ఓ హిందీ ప్రాజెక్ట్‌లోనూ నటిస్తోంది.

# విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్

రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది. ఈ సినిమా ఏప్రిల్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షురూ చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి టీజర్ అప్‌డేట్ ఇచ్చాడు విజయ్ దేవరకొండ. త్వరలోనే టీజర్ రానుంది అంటూ ఎక్స్‌లో రాసుకొచ్చాడు. ఇక ఈ సినిమాలో కుటుంబ బాగోగులు చూసుకునే ఫ్యామిలీ మ్యాన్‌గా, బయట రౌడీల బెండు తీసే పవర్‌ఫుల్ మ్యాన్‌గా విజయ్ దేవకొండ ఇందులో కనిపించనున్నారు. కూల్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించనున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్, సంగీతం: గోపీ సుందర్. విజయ్ దేవరకొండ మరోవైపు జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో కూడా నటించనున్నాడు పోలీస్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**